# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం వార్త




ఆదివారం 23, జూన్ 2024 16 పేజీలు


## రూ.31వేల కోట్లతో రైతుల రుణమాఫీ అమలుకు సిద్ధం

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



3వ పేజీలో...



# ఖమ్మంలో ఫీజుల మాఫియా!

- బుక్స్,టై, బెల్ట్, షూష్, డ్రెస్సులకు ఇష్టానుసారంగా వసూళ్లు
- జిల్లాలో పెట్రెగిపోతున్న ప్రైవేట్ విద్యాసంస్థలు
- కాలం చెల్లిన బస్సులతో విద్యార్థుల రవాణా
- ప్రభుత్వ నిబంధనలు గాలికి

### ఎంత చెబితే అంత స్కూల్ ఫీజులు

ఖమ్మం ప్రభాతవార్త:

ఖమ్మంలో ప్రైవేట్ విద్యాసంస్థల మాఫియా పెట్రెగిపోతున్నాయి. అందిన కాడికి దోచుకోవడమే పనిగా ఎంచుకొని కోట్లకు కోట్లు పోగేసుకుంటున్నారు. అంతా మా ఇష్టం అన్న

2 లో..

## పోలీస్ శాఖలో అనకొండలపై చర్యలు

- అవినీతి అధికారులపై కొరడా
- ఇద్దరు ఇన్స్పెక్టర్లు సస్పెండ్
- మరో ముగ్గురు ఐజిపికి అటాచ్
- మల్టీ జోన్ ఐజి ఏవి రంగనాథ్ ఉత్తర్వులు జారీ

4వ పేజీలో...



8వ పేజీలో...

## ఒకే దఫాలో రుణమాఫీపై రైతాంగం హర్షం

## ప్రతి ఒక్కరికి బదిలీలు సహజం

16లో..



















# ఖమ్మంలో ఫీజుల మాఫియా

(మొదటి పేజీ తరువాయి..)

రీతిలో ప్రైవేట్ విద్యాసంస్థల వ్యవహారం మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లుతున్నాయి. ఫీజుల నియంత్రణ పాటించకుండా ఎవరుకు వారుగా పెద్ద ఎత్తున ఫీజులు వసూళ్లు చేస్తున్నారు. లక్షలకు లక్షలు ఫీజుల రూపంలో దండుకుంటూ జేబులు నింపుకుంటున్నారు. ఖమ్మం కేంద్రంగా కొన్ని ప్రైవేట్ విద్యాసంస్థలు విచ్చలవిడిగా వ్యవహరిస్తూ రెండు చేతుల అమాయకుల విద్యార్థులు, వారి తల్లిదండ్రుల నుంచి డబ్బులు పిండేస్తు న్నారు. వీటిని నియంత్రించాల్సిన విద్యాశాఖ అధికారులు లంచాలకు అలవాటు పడి ఏడాదికి ఏడాది సొమ్ము చేసుకుంటూ గమ్మున ఉంటున్నారు. కూలీ నాలి చేసుకునే నిరుపేద కుటుంబీకుల పిల్లలు, మధ్యతరగతికి చెందిన విద్యార్థులు అధిక ఫీజులు చెల్లించలేక విద్యను కొనుగోలు చేయలేక ఆర్థిక ఇబ్బందులతో కుటుంబం దయనీయ స్థితికి చేరిపోతున్నాయి.

**- విద్యాశాఖ అధికారులు లంచాలకు అలవాటు పడ్డారు -**

ఖమ్మం జిల్లాలోని విద్యాశాఖ అధికారులు ప్రైవేట్ విద్యాసంస్థల నుండి పెద్ద ఎత్తున లంచాలకు అలవాటుపడ్డారు. ప్రతి స్కూల్ నుంచి పెద్ద మొత్తంలో డబ్బులు వసూళ్లు చేస్తున్నారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. జూన్, జూలై మాసం వచ్చిందంటే చాలు జోలపట్టి చందాలు వసూలు చేసినట్లు పాఠశాలలకు తిరుగుతూ స్కూళ్ల వారిగా టార్గెట్‌లు ఇస్తూ లక్షలకు లక్షలు వసూళ్లు చేస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. ఎంఈవో స్థాయి వంటి అధికారి కనీసం కంటికి కూడా కనిపించడం లేదు. జిల్లా స్థాయి అధికారుల నుంచి విద్యావ్యవస్థను పర్యవేక్షించాల్సిన క్రిందిస్థాయి అధికారి వరకు లంచాలతో మునిగి తేలుతున్నారు. ఖమ్మం అర్బన్ ఎంఈవో వంటి అధికారి కనీసం తన పరిధిలో ప్రైవేట్ విద్యా సంస్థల పనితీరును పర్యవేక్షించాల్సి ఉండగా పనిలో పనిగా పాఠశాలకు వెళుతూ తిరిగి వచ్చేటప్పుడు ప్రైవేట్ విద్యా సంస్థల నుంచి ఎంతో కొంత జేబులో నాలుగు రాళ్లు వేసుకొని బయటపడుతున్నారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవాలి. డిఈవో కార్యాలయంలో కొందరు అధికారులు మరికొందరు సిబ్బంది ప్రైవేట్ విద్యాసంస్థల నుంచి తమ చేతి వాటాన్ని ప్రదర్శిస్తున్నట్లు ప్రైవేట్ విద్యాసంస్థల నిర్వాహకులే బహిరంగంగా చర్చించుకోవడం విశేషం.

**- విద్యా సీజన్ వచ్చిందంటే చాలు పండుగే పండుగ -**

విద్యా సంవత్సరం మొదలైన నాటి నుంచి కొన్ని విద్యాసంస్థలకు ప్రతి రోజు సుమారుగా సిమెంట్ బస్తాలు డబ్బులు నిండిపోతున్నాయి. గ్రూపులకు గ్రూపులు తయారు చేసి అందివచ్చిన విద్యార్థులందరిని తరగతి గదిలో కుక్కేసి అడ్డగోలు అడ్మిషన్లు జారీ చేసి అందిన కాడికి ఫీజులు పెంచేసి పెద్ద మొత్తంలో డబ్బులు గుంజేస్తున్నారు. విద్యార్థులు చెల్లించే డబ్బులు లెక్కపెట్టలేక ఎలక్ట్రానిక్ యంత్రాల సహాయంతో డబ్బులు లెక్కపెడుతున్నారంటే వారి పండుగ ఏ స్థాయిలో ఉందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఏడాదికి తిరగకముందే కొత్త భవనాలను నిర్మించి కొత్త బ్రాంచీలను ఏర్పాటు చేస్తున్నారు. బ్రోకర్ల కంటే హీనంగా నేడు జిల్లాలో ప్రైవేట్ విద్యాసంస్థలు నడుస్తున్నాయి. కులాల వారీగా, ప్రాంతాల వారీగా లెక్కలు వేసుకొని నా వారు అనే పదాన్ని వాడుకలోకి తీసుకొచ్చి ఎవరికి వారుగా ఒక ముఠాగా ఏర్పడి ఖమ్మం కేంద్రంగా ఫీజుల మాఫియాకు తెగపడుతున్నారు. ఒక్కొక్క పాఠశాలలో ఒక్కొక్క లెక్క ఉంది. కార్పొరేట్ స్థాయిగా చెప్పుకునే కొంత మంది వసూళ్ల రాయుళ్లు లక్ష నుంచి లక్ష 60వేల వరకు డబ్బులు వసూళ్లకు పాల్పడుతున్నారు. వీటిల్లో పాఠశాల చదువు రెసిడెన్షియల్ సౌకర్యం కల్పిస్తూ అందిన కాడికి దోచుకుంటున్నారు. మరికొందరు స్కూల్‌ఫీజు మాత్రమే లక్ష రూపాయల వరకు వసూళ్లు చేస్తున్నారంటే వారి ఆగడాలు ఏ స్థాయిలో ఉన్నాయో అర్థం చేసుకోవాలి. ప్రభుత్వ నిబంధనలు గాలికి వదిలి ప్రతి సంవత్సరం నిబంధనలకు విరుద్ధంగా ఇష్టానుసారంగా ప్రతి తరగతికి ఫీజులు పెంచుతున్నారు. బిల్లులు మాత్రం ఇవ్వడం లేదు. ట్యూషన్ ఫీజు ల్యాబ్ ఫీజు, కంప్యూటర్ ఫీజు, స్కూల్ ఫీజు అంటూ మూడు నాలుగు రకాలుగా విభజించి వసూళ్లకు పాల్పడుతున్నారు. స్కూల్‌కు వెళితే ఒక రేటు ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం పెడితే మరో రేటు అక్కడే మకాం వేసి హాస్టల్లో ఉంటే మరో రేటు ఇలా రేట్లు విభజించి ఇష్టానుసారంగా డబ్బులు దండుకుంటున్నారు. విద్యార్థుల మధ్య వారి తల్లిదండ్రుల మధ్య కార్పొరేట్ విద్య అనే ముద్ర వేసి అమాయకులకు బూచి చూపించి అద్దాల మేడలో వైభోగాన్ని సృష్టించి చివరకు నాణ్యత లేని విద్యను అందిస్తూ విద్యార్థుల జీవితాలతో ఆటలాడుతున్నారు.

**- కాలం చెల్లిన బస్సులతో రవాణా -**

ఖమ్మంలో కొన్ని ప్రైవేట్ విద్యా సంస్థలు కాలం చెల్లిన బస్సులలో విద్యార్థులను ఎక్కించుకుని రవాణా చేస్తున్నారు. కనీసం మరమ్మత్తులు కూడా చేయకుండానే ఇష్టానుసారంగా రోడ్లు ఎక్కుతున్నాయి. కూర్చోవడానికి సీట్లు ఉండవు. పరిమితికి మించి విద్యార్థులను ఎక్కించుకుంటున్నారు. కనీసం టైర్లలో గాలి ఉందో లేదో చూసుకోరు. బ్రేక్‌లకు ఆయిల్ కూడా వేయరు. బస్సు రోడ్డెక్కితే మితిమీరిన వేగంతో పరుగులు తీస్తున్నాయి. స్కూల్ టైం అయిపోతుందని కంగారు పడుతూ ట్రాఫిక్‌లో మితిమీరిన వేగంతో స్కూల్ బస్సులు పరుగులు పెడుతున్నాయి. జరగరాని ప్రమాదం ఏదైనా జరిగితే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని తెలిసి కూడా డబ్బు, రాజకీయ అండదండలు ఆర్థిక, అంగబలం ఇలా అన్ని సమకూర్చుకొని మాకు ఎదురుచెప్పే వారే లేరనే ఆహంకారంతో రాజకీయ పలుకుబడి ప్రయోగించి పాఠశాలలను కొనసాగిస్తున్నారు. పర్మిట్‌లు లేని నాణ్యత ప్రమాణాలు లేని బస్సులను గుర్తించి వాటిపై చర్యలు తీసుకోవాల్సిన రవాణా శాఖ అధికారులు కనీసం రోడ్డెక్కిన బస్సులపై తనిఖీలు కూడా చేయడం లేదంటే వారి జేబుల్లోకి ఎంత సొమ్ము వెళ్తుందో అర్థం చేసుకోవచ్చు. పేరు మోసిన కొన్ని పాఠశాలల నిర్వాహకులు రాజకీయ అండదండలతో పోలీస్ పరిచయాలతో రవాణాశాఖ అధికారులపై ఒత్తిడి పెంచి కాలం చెల్లిన బస్సులను నడుపుతూ కాలం వెళ్లదీస్తున్నారు. వందలాది మంది విద్యార్థులను బస్సుల్లోకి ఎక్కించి ఎక్కడ పడితే అక్కడ రోడ్డు పక్కన ఆపుతూ వెనుక వచ్చే వాహనాలకు ముందు వెళ్లే వాహనాలకు అసౌకర్యాన్ని కల్పిస్తూ ప్రమాదాలకు కారకులవుతున్నారు. ఎవరు ఎటు పోతే నాకేందిలే అనుకొనే రవాణా శాఖ నడిబజార్‌లో అన్ని వదిలేసి లంచాలకు చేయిచాస్తూ అనుమతి లేని లేదా కాలం చెల్లిన బస్సులకు పచ్చజెండా ఊపడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఇటువంటి వ్యవస్థలకు బ్రేకులు వేయాల్సిన అధికారులు కంటికి కూడా కనిపించడం లేదు.

**- జిల్లా కలెక్టర్ కొరడా ఝులిపించాల్సిందే-**

అనుమతులు లేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి. ఒకే పాఠశాల పేరుతో అనేక బ్రాంచీలు ఏర్పాటు చేసిన సంస్థలు ఆయా భవనాలు అడ్రస్ లేని ఆచూకి లేని అంశాలను జోడించి విచ్చలవిడిగా విద్యావ్యవస్థలను నిర్వీర్యం చేస్తున్న ప్రైవేట్ విద్యాసంస్థల నిర్వహకులపై కొరడా ఝులిపించాల్సిన తరుణం ఆసన్నమైంది. ఒక పాఠశాల అనుమతి పత్రాలు తీసుకుంటే తిరిగి రెన్యువల్ చేసుకునేందుకు ఆ సంవత్సరంలో వర్తించే నిబంధనల మేరకు సర్టిఫికేట్లు అనుమతులు పొందాల్సి ఉంటుంది. కానీ దశాబ్దాల క్రితం తీసుకున్న అనుమతులనే అడ్డు పెట్టి అడ్డగోలుగా డబ్బులు వసూళ్లు చేస్తున్నారు. ఇది సరైన పద్ధతి కాదు. 2024 జూన్, జులై విద్యా సంవత్సరం నిబంధనలు లోబడి నూతనంగా అనుమతులు ప్రతి ప్రైవేట్ పాఠశాల పొందాల్సి ఉంటుంది. దానికి జిఎస్టీ రూపంలో నిధులు జోడించి ప్రభుత్వ ఖజానాలో జమచేయాల్సి ఉంటుంది. కానీ కోట్లకు కోట్లు సంచుల్లో నింపుకొని కనీసం ప్రభుత్వానికి చెల్లించాల్సిన సొమ్ము కూడా చెల్లించటం లేదు. రీయంబర్స్‌మెంట్, బెస్ట్ అవెలబుల్, ప్రభుత్వం నుంచే వచ్చే రాయితీల సొమ్మును అడ్డదారిలో దిగమింగుతూ వ్యవస్థలను మ్యానేజ్ చేస్తూ పెద్ద ఎత్తున ఫీజులు పెంచుతూ సొమ్ము చేసుకుంటున్నారు. పాఠశాలలోనే పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, టై, బెల్టు, షూస్, సాక్సులు, ఇతర అన్ని వస్తువులు కూడా పాఠశాలల్లోనే అమ్మకానికి పెడుతూ వాటిల్లో కూడా పెద్ద మొత్తంలో అమాయక విద్యార్థుల నుంచి బలవంతంగా డబ్బులు వసూళ్లకు పాల్పడుతూ సొమ్ము చేసుకుంటున్నారు. ఇటువంటి విధానాలపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు తక్షణమే ఆయా పాఠశాలలను ఆకస్మిక తనిఖీలు చేసి అడ్డగోలుగా వ్యవహరిస్తున్న ప్రైవేట్ పాఠశాలల అనుమతులను రద్దు చేసి కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఏర్పడింది. జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి ఇటువంటి మాఫియా రాయళ్లపై కొరడా ఝులిపించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

# రాష్ట్ర స్థాయి ఇన్‌స్పైర్ పోటీల్లో సత్తా చాటిన ఆశ్రమ విద్యార్థిని

## -జాతీయ ఇన్‌స్పైర్ పోటీలకు ఎంపికైన మచ్చా మాధవి




**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :** ఏజెన్సీ ప్రాంతమైన దుమ్ముగూడెం మండలంలోని కే.రేగుబల్లి 1 గిరిజన ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న మచ్చా మాధవి అనే విద్యార్థిని ఇటీవల జరిగిన రాష్ట్ర స్థాయి ఇన్‌స్పైర్ పోటీల్లో తన సత్తా చాటింది. ఇన్‌స్పైర్ పోటీల్లో విజేతగా నిలిచి త్వరలో జరిగే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైంది. ఈ నెల 14,15 తేదీలలో జరిగిన రాష్ట్ర స్థాయి ఇన్‌స్పైర్ పోటీల్లో ఎకో ఫ్రెండ్లీ ఆర్గానిక్ ఫైబర్ బనాన అనే ప్రాజెక్టులో తన సత్తాను చాటింది. నిరుపయోగమైన అరటి చెట్టు మట్టలతో ఇస్తారాకులు, పూలబుట్టలు వంటి రకరకాల వస్తువులు తయారు చేసింది. ఈ వస్తువుల తయారీ వల్ల వ్యర్థ పదార్థాల సద్వినియోగం, పర్యావరణ పరిరక్షణకు చాలా దోహదపడుతుందని ఇన్‌స్పైర్ పోటీలలో తన ప్రతిభను చాటింది. ఈ విద్యార్థిని రూపొందించిన ప్రాజెక్టుకు గైడ్‌గా ఉపాధ్యాయుని కే.శ్రీదేవి వ్యవహరించారు. ఏజెన్సీలోని మారుమూల గిరిజన ఆశ్రమ పాఠశాలలో చదువుకుంటూ రాష్ట్ర స్థాయి పోటీల్లో గెలుపొంది జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక అవ్వడం పట్ల భద్రాచలం ఐటిడిఏ పీవో జితేష్ వీ.పాటిల్, డీడీ మణెమ్మ, జిల్లా విద్యాశాఖాధికారి ఎం.వెంకటేశ్వరాచారి, జిల్లా సైన్స్ అధికారి ఎస్.చలపతిరాజు, విద్యార్థినికి అభినందనలు తెలిపారు. రాష్ట్ర స్థాయిలో పోటీల్లో వివిధ కాటగిరిలలో 26 మంది విద్యార్థినిలు ఎంపిక కాగా … అందులో మచ్చా మాధవి ఒకటి. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు టీ.నాగమణి, పాఠశాల ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు, తోటి విద్యార్థిని, విద్యార్థులు మాధవిని అభినందించారు. జులైలో ఢిల్లీలో జరిగే జాతీయ స్థాయి ఇన్‌స్పైర్ పోటీల్లో మాధవి పాల్గొననుంది.

# బాలల సదనమును సందర్శించిన న్యాయమూర్తి



**ఖమ్మం లీగల్, జూన్ 22, ప్రభాతవార్త:** ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి, ఖమ్మం జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కె.వి.చంద్రశేఖరరావు శనివారం సాయంత్రం బాలల సదనంను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన బాలలతో మాట్లాడుతూ భారత రాజ్యాంగము న్యాయసేవా సంస్థల చట్టాలను గురించి వివరించారు. భారత రాజ్యాంగము నిర్దేశించిన ప్రాథమిక విధులను ప్రతి ఒక్కరూ పాటించినట్లయితే అందరికి అదే రాజ్యాంగము నిర్దేశించిన ప్రాథమిక హక్కులు అమలవుతాయన్నారు. చదువుకునే వయస్సులో బాలలు విద్య పట్లనే దృష్టి కేంద్రికరించాలని విద్యతోనే ఉన్నత భవిష్యత్తు సాధ్యపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సదనం సూపరింటెండెంట్ వరలక్ష్మి, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# యాక్సెస్ బ్యాంకు లాకర్‌లో బంగారం మాయం

**- రూ. 9.50 లక్షల విలువైన బంగారం మాయం-పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితురాలు**

*సత్తుపల్లి, జూన్ 22, (ప్రభాతవార్త):*
సత్తుపల్లి పట్టణంలో నివాసముంటున్న రిటైర్డు ఎంప్లాయ్ షరీఫ్ కుమార్తె ఎండి ఫరాజ్ పట్టణంలో మెయిన్ రోడ్డులో ఉన్నటువంటి యాక్సెస్ బ్యాంకు లాకర్‌లో పెట్టిన 15 తులాల బంగారపు వస్తువులు లాకర్ నుండి మాయమైయ్యాయని శనివారం సత్తుపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. పోలీసులు మరియు బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం ఎండి. ఫరాజ్ అనే ఈమె సత్తుపల్లి యాక్సెస్ బ్యాంకులో కొన్ని సంవత్సరాలుగా లాకర్ తీసుకొని ఉపయోగిస్తుంది. ఈ క్రమంలోనే ఆమె గత ఏడాది ఆగస్టు 2వ తేదీన తమ వద్ద నాలుగు బంగారపు గాజులు, నల్లపూసల గొలుసు, నాలుగు ఉంగరాలు, ఒక నెక్లెస్‌తో పాటు కొన్ని వెండి వస్తువులు ఈ బ్యాంకు లాకర్‌లో భద్రపరిచి హైదరాబాదు వెళ్లినట్లు ఆమె ఫిర్యాదులో పేర్కొన్నారు. బాధిత మహిళ సత్తుపల్లి నుండి హైదరాబాదువ వెళ్లి అక్కడ ఉంటున్నారు. ఈ నెల 12వ తేదీన బ్యాంకు మేనేజర్ లాకర్ బయటకు వచ్చిందని ఫరాజ్‌కు ఫోన్ చేసి వచ్చి చూసుకోమని సమాచారం అందజేశారు. బాధితురాలు బక్రీద్ పండుగను పురస్కరించుకొని ఈనెల 19న సత్తుపల్లి వచ్చి బ్యాంకుకు వెళ్లి లాకర్ ఓపెన్ చేసి చూడగా,

అందులో వెండి వస్తువులు మాత్రమే ఉన్నాయని, మిగతా బంగారు వస్తువులు సుమారు 15 తులాలు మాయమైనట్లు



బాధితులు గుర్తించి సదరు మేనేజర్‌ను నిలదీయడంతో ఆయన మీరే మధ్యలో వచ్చి నగలు తీసుకెళ్లి ఉంటారని చెప్పడంతో చేసేదేమీ లేక శనివారం ఎండి ఫరాజ్ సత్తుపల్లి పోలీస్ స్టేషన్‌కు వెళ్లి శనివారం ఫిర్యాదు చేయడం జరిగింది. మాయమైన బంగారం వస్తువుల విలువ సుమారు రూ. 9. 50 లక్షలు ఉంటుందని ఆమె పేర్కొన్నారు. గతంలో కూడా ఇదే బ్యాంకులో ఐదుగురు ఖాతాదారులు సొమ్మును దాచుకోగా, దాదాపు కోటిరూపాయల మేర సిబ్బంది చేతి వాటం చూపించడంతో ఆనాడు ఈ సంఘటన సత్తుపల్లిలో కలకలం రేపింది. బ్యాంకులో దాచుకున్న సొమ్ముకు భద్రత కల్పించాల్సిన ఉద్యోగులే కన్నం పడి డబ్బులు డ్రా చేసుకొని తినేసిన నెల రోజులకు ఖాతాదారులకు తెలియడంతో ఆనాడు ఈ బ్యాంకుపై సోషల్ మీడియాలో, పత్రికల్లో పెద్ద ఎత్తున ప్రచారం జరగడంతో డబ్బులు డ్రా చేసుకున్న బాధిత ఉద్యోగులను ఉన్నతాధికారులు రిమూవ్ చేసి అట్టి వారిపై కేసులు నమోదు చేయడం జరిగింది. అట్టి కేసు కూడా ఇంకా విచారణలో కొనసాగుతుండగా, మరలా అది ముగియక ముందే ఇదే బ్యాంకులో దాదాపు 9. 50 లక్షల

విలువైన బంగారం సేఫ్‌గా ఉన్న ప్రాంతం నుండి మాయం అవడం పట్ల మరలా ఈ బ్యాంకుపై సోషల్ మీడియాల్లో ప్రచారం హల్ చల్ చేస్తుంది.

**బ్యాంకు మేనేజర్ వివరణ :**

యాక్సెస్ బ్యాంకులో లాకర్‌లో దాచిన 15 తులాల బంగారం మాయమైనట్లు బాధితురాలు ఆవేదనను మేనేజర్ నాగరాజు దృష్టికి శనివారం ప్రభాత వార్త తీసుకెళ్లగా అలాంటిది జరిగే అవకాశం లేదని, ఆమె తీసుకొని వెళ్లి ఉండొచ్చని, ఈ విషయమైన పై అధికారులు చూసుకుంటారని ఆయన అన్నారు.

**సీఐ వివరణ :**

సత్తుపల్లి ప్రధాన రహదారి పక్కన ఉన్నటువంటి యాక్సెస్ బ్యాంకులో లాకర్‌లో దాచిన 15 తులాల బంగారం మాయమైందన్నారు. విషయంపై సీఐ టి. కిరణ్‌ను వివరణ కోరగా బాధితురాలు ఎండి. ఫరాజ్ నుండి ఫిర్యాదు అందిందని శనివారం సెలవు కారణంగా సోమవారం బ్యాంకుకు వెళ్లి విచారణ చేపడతామని సిఐ తెలిపారు.

# రూ.31వేల కోట్లతో రైతుల రుణమాఫీ అమలుకు సిద్ధం

**-ఇచ్చిన హామీలను అమలు చేయడంలో వెనక్కి తగ్గేదేలేదు -అర్హులైన జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇళ్ళు నిర్మించి ఇస్తాం**

## -మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి

*నేలకొండపల్లి, జూన్ 22 (ప్రభాతవార్త):*
వచ్చే జూలై నెల నుంచి రాష్ట్ర ప్రభుత్వం రూ.31వేల కోట్లతో రైతుల రుణమాఫీ అమలు చేసేందుకు సిద్ధమైందని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రుణమాఫీ చేసేందు



మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు. ప్రజల నుంచి వచ్చిన వినతులను పరిష్కారానికి సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ఆయా గ్రామాలలో జరిగిన సభలలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, నేలకొండపల్లి ఎంపిపి వజ్జ రమ్య, మూటాపురం పిఏసిఎస్ అధ్యక్షుడు బాగం హేమంతరావు, నేలకొండపల్లి, కొరట్లగూడెం, బోదులబండ ఎంపిటిసి మెంబర్‌లు బొడ్డు బొందయ్య, రేగూరి వాసవి, కట్టెకోల సుధాకరరావు, మండల కాంగ్రేస్ నాయకులు శాఖమూరి రమేష్, వెన్నపూసల సీతారాములు, కొడాలి గోవిందరావు, అనంతు కాశయ్య, చెరువు స్వర్ణ, కడియాల శ్రీనివాసరావు, వంగవీటి





కోసం అన్ని సమకూరుస్తున్నామని ఆయన చెప్పారు. పేదలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ఇందిరమ్మ ప్రభుత్వం వెనక్కి తగ్గే ప్రసక్తే లేదన్నారు. శనివారం మూటాపురం, శంకరగిరితండా, రాజేశ్వరపురం, అమ్మగూడెం, కొరట్లగూడెం, కోనాయిగూడెం, ఆరెగూడెం, ఆచార్లగూడెం, బోదులబండ, మండ్రాజుపల్లి గ్రామాలలో ఆయన విస్తృతంగా పర్యటించారు. వివిధ గ్రామాలలో ప్రజలు నుంచి ఆయన వినతిపత్రాలను స్వీకరించారు. అర్హులైన జర్నలిస్టులు అందరికి ఇంటి స్థలంతో పాటు ఇందిరమ్మ ఇళ్ళు నిర్మించి ఇస్తామని తనను కల్సి వినతిపత్రం అందచేసిన స్థానిక జర్నలిస్టులకు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఏయే హామీలను ఇచ్చామో వాటిని అన్నింటిని విడతల వారీగా నెరవేర్చేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందన్నారు. ప్రభుత్వం అమలు చేయబోయే రుణమాఫీని తట్టుకోలేక ప్రతిపక్షం వాళ్ళు నోరుజారి ఏవేవో మాట్లాడుతున్నారని ఆయన అన్నారు. అసలైన పేదవాళ్ళకు ఇందిరమ్మ ఇళ్ళు ముందుగా మంజూర్ చేస్తామని ఆయన చెప్పారు. లిఫ్టులు రిపేరు చేయించి రైతులకు సాగునీటి ఇబ్బందులు లేకుండా చూస్తామని ఆయన చెప్పారు. రాజేశ్వరపురం గ్రామంలో కళ్యాణలక్ష్మీ చెక్కులను లబ్దిదారులకు ఆయన పంపిణీ చేసారు. ఈ కార్యక్రమాలలో రాష్ట్ర నాగేశ్వరరావు, మామిడి వెంకన్న, గూడవల్లి రామబ్రహ్మం, గుండా బ్రహ్మం, లక్కం ఏడుకొండలు, రేగూరి హనుమంతరావు, దోసపాటి చంద్రశేఖర్, మీసా ముత్తయ్య, కట్టెకోల నాగేశ్వరరావు, దండా ప్రవీణ్‌కుమార్, బచ్చలకూరి నాగరాజు, మీసా నాగేశ్వరరావు, కట్టెకోల నాగార్జున్, జెర్రిపోతుల సత్యనారాయణ, రాయపూడి నారాయణరావు, జెర్రిపోతుల అంజనీ, గుడిమెట్ల మధు, రాయపూడి శ్రీనివాసరావు, బచ్చలకూరి మైసయ్య, బచ్చలకూరి జ్యోతి, గోళ్ళ శ్రీనివాసరావు, కడియాల నరేష్, వివిధ ప్రభుత్వ శాఖల మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## ఆగిఉన్న ట్రాక్టర్‌కు తగిలి వృద్ధురాలు మృతి

*చంద్రుగొండ, జూన్ 22 - (ప్రభాతవార్త):*





మండల పరిధిలోని తుంగారంలో శనివారం అప్పికుంట్ల ముత్యం (70) అనే వృద్ధురాలు ఆగిఉన్న ట్రాక్టర్‌కు తగిలి కిందపడి మృతి చెందింది. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి... వృద్ధురాలు ముత్యం గత కొన్ని సంవత్సరాలుగా కంటి చూపు మందగించింది. ఈ క్రమంలో గ్రామంలో మరో వీధిలో నివాసం ఉంటున్న కొడుకు ఇంటికి ముత్యం వస్తుండగా పక్కన ఆగి ఉన్న ట్రాక్టర్‌కు తగిలి కింద పడింది. ఈ ప్రమాదంలో వృద్ధురాలు తల రోడ్డుకు బలంగా తాకడంతో అక్కడికక్కడే మృతి చెందింది. కొడుకు వెంకటేశ్వరరావు ఫిర్యాదుతో చంద్రుగొండ ఎస్సై మాచినేని రవి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం కొత్తగూడెం తరలించారు.

## ఉపాధి కూలీలకు డబ్బులు చెల్లించండి



*సత్తుపల్లి, జూన్ 22, (ప్రభాతవార్త):*
ఉపాధి హామీ పథకం కింద పనులు చేస్తున్న కూలీలకు గత మూడు నెలల నుండి కూలీలకు డబ్బులు చెల్లించకుండా ఇబ్బందులు పెడుతున్నారని, ఇప్పటికైనా కూలీలకు రావాల్సిన డబ్బులు వెంటనే చెల్లించాలని, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ డిమాండ్ చేస్తున్నారు. సత్తుపల్లి మండలం, రామానగరం గ్రామంలో శనివారం ఉపాధి హామీ కూలీలతో ఆయన ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రోజు ఎర్రని ఎండను సైతం లెక్కచేయకుండా పని చేస్తున్న ఉపాధి కూలీలకు మూడు నెలల నుండి డబ్బులు చెల్లించకుండా తాత్సారం చేయడం కూలీలను ఇబ్బందులు పెట్టినట్లవుతుందని ఆరోపించారు. కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ ఉపాధి హామీ పథకాన్ని తీసేయడానికి ప్రయత్నం చేస్తున్నాడని, దీనిలో భాగంగానే కూలీలకు ఇవ్వాల్సిన డబ్బులు ఇవ్వకుండా ఈ రూపేనా కుట్రలు పన్నుతున్నారని ఆయన ఆరోపించారు. ఈ విషయమై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జోక్యం చేసుకొని కూలీలకు రావాల్సిన బకాయిలు వెంటనే చెల్లించాలని, అదే విధంగా ఎన్నికల హామీల్లో ఉపాధి కూలీలకు ఒక్కొక్కరికీ రూ 12 వేలు ఇస్తామని చెప్పిన హామీని నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు ముత్యాలు, మల్లేశ్వరి, జెల్లి మల్లయ్య, రాములమ్మ, లక్ష్మీ ప్రసాద్, సత్యం, వెంకటేశ్వరరావు, దుర్గమ్మ, కూలీలు పాల్గొన్నారు.

## పేకాట రాయుళ్ళు అరెస్ట్

*అన్నపురెడ్డిపల్లి, జూన్ 22, (ప్రభాతవార్త):*
మండల పరిధిలోని



ఎర్రగుంట గ్రామంలో శనివారం పేకాట ఆడుతున్న వ్యక్తులను అదుపులోకి తీసుకునికేసు నమోదు చేసినట్లు ఎస్సై చంద్రశేఖర్ తెలియజేశారు. విశ్వసనీయ సమాచారం మేరకు తమ సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించి ఐదుగురు వ్యక్తులను, ఒక ద్విచక్ర వాహనాన్ని, 4 మొబైల్‌ఫోన్లు, 7300 రూపాయల నగదును స్వాధీన పరుచుకోవటం జరిగిందని, మండలంలో అసాంఘీక కార్యక్రమాలకు పాల్పడేవారిని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు,




## ఎమ్మెల్సీ తాత మధును కలిసిన భద్రాచలం బీఆర్ఎస్ నేతలు

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



ఇటీవల అనారోగ్యానికి హైద్రాబాద్‌లో హస్పిటల్‌లో చికిత్స పొంది ఖమ్మంలోని స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ తాత మధుసూదన్‌ను భద్రాచలం నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు మానె రామకృష్ణ మర్యాదపూర్వకంగా కలిశారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పూర్తి ఆరోగ్యంతో మళ్ళీ ప్రజా జీవితంలోకి రావాలని ఆకాంక్షించారు. వీరి వెంట దుమ్ముగూడెం మండల అధ్యక్షుడు అన్నె సత్యనారాయణమూర్తి, భద్రాచలం మండల నాయకులు అకోజు సునీల్‌కుమార్‌లు ఉన్నారు.

## ఈ నెల 26న కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయండి

చర్ల, ప్రభాతవార్త :



ఈ నెల 26న కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఛల్లో కలెక్టరేట్ ధర్నాను విజయవంతం చేయాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టీయూ) రాష్ట్ర నాయకుడు గౌని నాగేశ్వరరావు కోరారు. శనివారం చర్ల మండలంలో వివిధ శాఖలలో ప్రచారం నిర్వహిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ .. కార్మికుల హక్కులను కాలరాసి కనీస వేతన చట్టాన్ని అమలు చేయకుండా వారి బతుకులపై నీళ్లు చల్లుతున్నారని వారన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతన చట్టాన్ని సవరణ చేసి అమలు చేయకుండా ఉన్నటువంటి పరిస్థితి నెలకొందని, దీనిపై ప్రభుత్వాలు కనీసం స్పందించే పరిస్థితి లేదని వారన్నారు. ఈ సమస్యల పరిష్కారం ఈ నెల 26న కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాలు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రగతి యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ముసలి సతీష్, వెంకట్‌రెడ్డి, నవీన్, వీరబాబు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రమకు తగిన గుర్తింపు

### -రవీంద్ర, ఉపేంద్రలు కఠిన సేవా పథకానికి ఎంపిక

చర్ల ప్రభాతవార్త:

విధి నిర్వహణలో అంకిత భావం పట్టుదలతో విధులు నిర్వహిస్తూ పోలీస్ ఉన్నతాధికారుల మన్ననలు పొందుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకమైన కఠిన సేవా పథకానికి కానిస్టేబుల్స్ రవీంద్ర ఉపేంద్రలు ఎంపికైయ్యారు. చర్ల పోలీస్ స్టేషన్‌లో గత ఐదు సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న వీరు ఈ ప్రాంత ప్రజల మన్ననలు పొందారు. కఠిన సేవా పథకానికి ఎంపికైన వీరిని సిఐ రాజువర్మ, ఎస్ఐ నర్సిరెడ్డితో పాటు పట్టణ ప్రముఖులు అభినందనలు తెలిపారు.

## రైతుల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం

### -కనుబుద్ధి దేవా

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో భాగంగా వరంగల్ రైతు డిక్లరేషన్‌లో రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని ఆనాడు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇచ్చిన హామీని నెరవేర్చే దిశగా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు వేస్తుందని అందుకు రాష్ట్ర ప్రభుత్వ క్యాబినెట్ సమావేశంలో రైతులకు రుణమాఫీ చేసేందుకు నిర్ణయం తీసుకోవడం రైతుల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం అని నిరూపించిందని, కాంగ్రెస్ పార్టీ జిల్లా సోషల్ మీడియా మాజీ చైర్మన్ కనుబుద్ధి దేవా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో 48 మంది రైతులకు రూ.31వేల కోట్ల బడ్జెట్‌తో రుణమాఫీ చేసేందుకు రాష్ట్ర క్యాబినెట్ అంగీకారం తెలిపిందని రైతులకు ఇచ్చిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకుంటుందని, రైతు మాఫీ అమలుకు నిర్ణయం తీసుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మంత్రి వర్గానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## ఐటిడిఏ ఎదుట నిరసన, ప్రదర్శన విజయవంతం చేయండి

### -టీపీటీఎఫ్

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



గిరిజన సంక్షేమ శాఖలో ఉపాధ్యాయుల బదిలీలు, షెడ్యూల్‌ను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 24వ తేదీన భద్రాచలం ఐటిడిఏ కార్యాలయం ముందు జరిగే నిరసన ర్యాలీలను విజయవంతం చేయాలని టీపీటీఎఫ్ టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు బి.రాజు, బి.రవిలు పిలుపునిచ్చారు. శనివారం భోజన విరామ సమయంలో నారాయణరావుపేట ఆశ్రమ పాఠశాల వద్ద వారు మాట్లాడుతూ ... రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఐటిడిఏ ఎదుట నిరసన కార్యక్రమాన్ని చేపట్టామని, బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని, 317 జీవో బాధిత ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని నూతన పోస్టులు మంజూరు చేయాలని తదితర డిమాండ్‌లతో జరిగే ర్యాలీలో అధిక సంఖ్యలో ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు.

## రైతు శ్రేయస్సే మోడీ ప్రభుత్వ ధ్యేయం

### -పంటల మద్దతు ధర పెంచడం హర్షనీయం

### -పిఏసిఎస్ చైర్మన్ చందుపట్ల రాజేందర్ రెడ్డి

పరకాల, జూన్ 22, ప్రభాతవార్త

రైతు శ్రేయస్సే కేంద్రంలోని మోడీ ప్రభుత్వ ధ్యేయమని పరకాల పిఏసిఎస్ వైస్ చైర్మన్ చందుపట్ల రాజేందర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024–25 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి 14 పంటల కనీస మద్దతు ధరలను కేంద్ర ప్రభుత్వం పెంచడం హర్షనీయం అన్నారు. మద్దతు ధరలు పెంపు వలన రైతులకు ప్రయోజనం కలుగుతుందన్నారు. వరి కనీస మద్దతు ధర క్వింటాలుకు రూ.117 పెరగడంతో ఖరీఫ్ సీజన్‌లో క్వింటాలు వరి ధాన్యాన్ని రూ.2300కు కొనుగోలు చేస్తారన్నారు. నువ్వులు రూ.632, కందులు రూ.550, మినుములు రూ.450, పత్తి రూ.501తో పాటు ఇతర పంటలకు మద్దతు ధరలను పెంచారని వివరించారు. రైతుల ఆదాయం రెట్టింపు చేయడం కోసం మోడీ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. దేశంలో సరిపడా బియ్యం నిలువలు ఉన్నప్పటికీ ధాన్యానికి మద్దతు ధర పెంచడం గర్వించదగ్గ విషయం అన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం రైతులను పూర్తిగా విస్మరిస్తుందని విమర్శించారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనా సరిపడా విత్తనాలు అందించలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందన్నారు. అధికారంలోకి వచ్చి ఏడు నెలలు అవుతున్నా ఇచ్చిన హామీ మేరకు ఇంతవరకు రూ.2 లక్షల రుణమాఫీ ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. వరికి బోనస్ రూ.500 ఎప్పుడు ఇస్తారని నిలదీశారు. ఇకనైనా రుణమాఫీ చేసి బోనస్ ఇవ్వాలని రాజేందర్ రెడ్డి డిమాండ్ చేశారు.

## పోలీస్ శాఖలో అనకొండలపై చర్యలు

### అవినీతి అధికారులపై కొరడా

### ఇద్దరు ఇన్‌స్పెక్టర్లు సస్పెండ్

### మరో ముగ్గురు ఐజిపికి అటాచ్

### మల్టీ జోన్ ఐజి ఏవి రంగనాథ్ ఉత్తర్వులు జారీ

క్రైం ఖమ్మం, జూన్ 22, ప్రభాతవార్త:





పోలీస్‌శాఖలో అవినీతికి పాల్పడిన ఇరువురి ఇన్‌స్పెక్టర్లపై కొరడా ఝులిపించారు. ఇది నిర్మాణంలో అలసత్వం అవినీతికి పాల్పడి గ్రామీణ ప్రాంతాల్లో పేకాటరాయులకు సహకరించారు. అవినీతికి పాల్పడుతున్న ఖమ్మం జిల్లా సత్తుపల్లి గ్రామీణ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎన్.వెంకటేశం తెలంగాణ మల్టీజోన్ వన్ ఐజి ఆవుల రంగనాథ్ శనివారం రాత్రి జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్‌దత్ విచారణ నివేదికలో వాస్తవాలు సత్తుపల్లి సిఐ సస్పెండ్ గురయ్యారు. ఆర్థికంగా అధికారులు విచారణలో బట్టబయలు అయ్యాయి. ఖమ్మం పోలీస్ కమిషనర్ పరిధిలోని 22, 23 మధ్యకాలంలో ఖమ్మం టూ టౌన్ ఇన్‌స్పెక్టర్ విధులు నిర్వహించిన సిహెచ్ శ్రీధర్‌ను కూడా సస్పెండ్ చేశారు. ఈ సిఐ ఖమ్మంలో ద్వితీయ నిర్మాణంలో ఓ జర్నలిస్టు ఇంటిలో ఎస్ఎల్ఆర్ తుపాకి సంబంధించిన ఆరు తోటల్లో అప్పట్లో లభ్యమయ్యాయి. ఆయుధాలు చట్టంతో పాటు పలు సెక్షన్‌లతో బెదిరించి పంచులతో పంచనామ సంతకాలు చేయించి తప్పుడు కేసు నమోదు చేసినట్లు విచారణలో వెల్లడైంది. 2022 సంవత్సరంలో క్రైమ్ నెంబర్ 310 పురస్కరించుకొని సెక్షన్ 420 కింద నమోదైన కేసులో ఇన్‌స్పెక్టర్ శ్రీధర్ నిందుతుడికి అనుకూలంగా వివరిస్తూ కేసు దర్యాప్తు స్థితిగతులు తెలిపే యువ కేసుల జాబితాలో కూడా చేసినట్లు విచారణలో చేరింది. ఈ కేసు పూర్తిగా సివిల్ తగాదా పరిధిలోకి వస్తుందని కోర్టులో తప్పుదోవ పట్టించినట్లుగా ఇన్‌స్పెక్టర్ ఫిర్యాదు రావడంతో ఖమ్మం పోలీస్ కమిషనర్ విచారణ జరిపి అందజేసిన నివేదిక ప్రకారం సస్పెంట్ వేటుపడింది. శ్రీధర్ సిఐ అధికార దుర్వినియోగం చేయడంతో పాటు పోలీసుల గౌరవాన్ని దెబ్బతీసే విధంగా వ్యవహరించినట్లు స్పష్టమైంది. ప్రస్తుతం ములుగు జిల్లాలో స్పెషల్ బ్రాంచ్‌లో విధులు నిర్వహిస్తున్న సస్పెండ్ చేస్తూ మల్టీజోన్ ఐజి రంగనాథ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇదిలా ఉండగా మరో ఇన్‌స్పెక్టర్ సాయి అధికారులు కూడా మల్టీ జోన్ కార్యాలయానికి అటాచ్ చేశారు. తెలంగాణ మల్టీ వన్ పరిధిలోని అటాచ్ గురైన వారి వివరాలను ఐజి ఆవుల వెంకటరమణ రంగనాథ్ తెలిపారు. మెదక్ జిల్లా పరిధిలో జరిగిన మత కలహాల సమయంలో రూరల్ పోలీస్ స్టేషన్లు చెందిన ఇన్‌స్పెక్టర్లు దిలీప్‌కుమార్ కేసులో నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకు వీరిని కూడా ఐజి కార్యాలయానికి అటాచ్ చేశారు. మెదక్ పట్టణం రూరల్ ఇన్‌స్పెక్టర్‌తో పాటు భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం పోలీస్ స్టేషన్ ఎస్ఐ భవానిసేన్ కేసు వ్యవహారంలో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ స్థాయిలో ఎస్సై పనితీరు, వ్యవహార శైలిపై పర్యవేక్షణ లేకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారు. ఈ నేపథ్యంలో మహాదేవపూర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వి.రాజేశ్వరరావు కూడా మల్టీజోన్ 1 ఐజి కార్యాలయంకు అటాచ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. పోలీస్ శాఖలో అనకొండలపై చర్యలు తీసుకోవడంతో పాటు అవినీతి పాల్పడిన వారిపై కూడా కొరడా ఝులిపించారు. ఒకే రోజు పోలీస్ శాఖలో ఇద్దరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్లతో పాటు మరో ముగ్గురు ఐజి కార్యాలయానికి అటాచ్ చేయడంతో తెలంగాణ వ్యాప్తంగా మల్టీ జోన్ పరిధిలోని పోలీస్ శాఖలో ఎప్పుడు ఏం జరుగుతుందో ఆందోళనలో పలువురు ఉన్నట్లు సమాచారం. ఏదేమైనా ఐజి రంగనాథ్ అవినీతి జూదం పేకాటరాయుళ్లపై ఉక్కుపాదం మోపడంతో మిగతా సర్కిల్ స్థాయిలో కూడా దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది.

## సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులుగా రాజునాయక్

భూపాలపల్లి, జూన్22, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులుగా బానోత్ రాజునాయక్‌ను నియమించినట్లు వ్యవస్థాపక అధ్యక్షులు భూక్య సంజీవ్‌నాయక్ ప్రకటించారు. హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన విస్తృత స్థాయి సమావేశంలో సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు భూక్య సంజీవ్‌నాయక్ ఈ ప్రకటన చేశారు. ఈ మేరకు నియామకపు పత్రంను జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన బానోత్ రాజునాయక్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు భూక్య రమేష్‌నాయక్, సంగావత్ రాజ్‌కుమార్, బి రాజేశ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. తన నియామకంకు సహకరించిన రాష్ట్ర నాయకులకు రాజునాయక్ కృతజ్ఞతలు తెలిపారు.

## శాస్త్ర, సాంకేతిక రంగాల అభివృద్ధికి బిజెపి ప్రభుత్వం వ్యతిరేకం





*బోనకల్, జూన్ 22, ప్రభాతవార్త*

భారత దేశ శాస్త్ర, సాంకేతిక రంగాల అభివృద్ధిని బిజెపి ప్రభుత్వం వ్యతిరేకిస్తుందని సిపిఎం జిల్లా అకాడమిక్ సెల్‌కమిటీ సభ్యుడు బోడపట్ల రవీందర్ అన్నారు. మండల పరిధిలోని జానకీపురం గ్రామంలో తేజా ఫంక్షన్‌లో రెండో రోజు సిపిఎం రాజకీయ శిక్షణా తరగతులు శనివారం కొనసాగాయి. ఈ తరగతుల్లో మతం- మతోన్మాదం అనే అంశాన్ని బోడపట్ల రవీందర్ బోధించారు. మతానికి, మతోన్మాదానికి ఎంతో వ్యత్యాసం ఉందన్నారు. మతం అనేది వ్యక్తిగత ఇష్టమని, మతోన్మాదం అనేది ఇతరులపై బలవంతంగా రుద్దేదని, దేశ ప్రయోజనాలకు హానికరమని అన్నారు. లౌకికతత్వం దేశ ప్రజలకు మేలు చేస్తుందన్నారు. భారత దేశం లౌకికతత్వం కలిగిన దేశమని, కాని బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత లౌకికతత్వ భారత రాజ్యాంగాన్ని మతతత్వ భారత రాజ్యాంగంగా మార్చేందుకు బిజెపి విశ్వ ప్రయత్నం చేస్తుందన్నారు. ప్రజల ఆహార అలవాట్లపై కూడా బిజెపి నిబంధనలను విధించడం ప్రారంభించిందన్నారు. గోరక్షణ దళాల పేరుతో ముస్లింలపై దాడులకు తెగబడిందన్నారు. హిందూ, ముస్లింల మధ్య గొడవలు సృష్టించి విభజన తీసుకు రావడమే బిజెపి లక్ష్యమన్నారు. హిందూ మత రాజ్యస్థాపన చేయడమే బిజెపి ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ విధానాలు దేశ ప్రజలకు హానికరమని, ప్రమాదకరమని అన్నారు.

## అధ్యయనం లేకపోతే అన్యవర్గ ధోరణలు పెరుగుతాయి: పోతినేని

అధ్యయనం లేకపోతే అన్య వర్గ ధోరణులు, పెడ దోరణులు పెరిగిపోతాయని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు అన్నారు. పార్టీ నిర్మాణం అనే అంశాన్ని ఆయన బోధించారు. పార్టీ నిర్మాణం ప్రతి ఒక్కరూ అధ్యయనం చేయాలని, నేర్చుకోవాలని, దానిని అమలు చేయాలని అన్నారు. అపుడే పార్టీ నిర్మాణం ప్రాముఖ్యత విలువ తెలుస్తుందన్నారు. పార్టీపట్ల విశ్వాసం ,నాయకుల పట్ల గౌరవం మాత్రమే ఉండాలన్నారు. సంఘాల వారీగా ప్రజలను సమీకరించి ప్రజా పోరాటాలు నిర్వహించాలన్నారు. ప్రతి కార్యకర్త కమ్యూనిస్టు ధోరణి అవర్చుకోవాలన్నారు. వ్యక్తివాదం పార్టీకి నష్టం కలిగిస్తుందన్నారు. దేశంలో బిజెపి మతోన్మాదం వలన రాష్ట్రాల్లో కాంగ్రెస్‌కి ఎన్నికల్లో మద్దతు తెలపవలసి వస్తుందన్నారు. పార్టీ నాయకులు ప్రజలకు విశ్వాసం కలిగించే విధంగా క్షేత్రస్థాయిలో పని చేయాలన్నారు. ఈ తరగతులకు సిపిఎం మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు ప్రిన్సిపాల్‌గా వ్యవహరించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చింతలచెరువు కోటేశ్వరరావు, వ్యవసాయా కార్మిక సంఘం మండల ప్రధాన కార్యదర్శి బంధం శ్రీనివాసరావు, వివిధ గ్రామాల నుంచి పార్టీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విత్తనాలు బ్లాక్ చేస్తే కేసులు పెట్టాలి

*గంగారం, జూన్ 22, ప్రభాతవార్త*

మొక్కజొన్న విత్తనాలను కృత్రిమ కొరత సృష్టించి అధికరేట్లకు అమ్ముతున్న వ్యాపారులపై క్రిమినల్ కేసులు పెట్టాలని సిపిఐఎంఎల్ మాస్‌లైన్ ప్రజాపంథా గంగారం, కొత్తగూడ మండలాల కార్యదర్శి పూనెం ప్రభాకర్ డిమాండ్ చేసారు. మండలంలోని పందెం గ్రామంలో శనివారం జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎంకె-30 రకం మక్కజొన్న విత్తనాలను ఒక గంగారం మండలంలోనే 18వేల ఎకరాల్లో సాగు చేస్తారని, ఎజెన్సీ ప్రాంతంలో ఏర్పడుతున్న వాతావరణ పరిస్థితులకు తట్టుకొని నిలబడుతుందని ఇక్కడి రైతాంగం నమ్ముతున్న ఈ మక్క విత్తనాలను సరిపడా అందుబాటులో ఉంచకపోవడం వ్యవసాయశాఖ నిర్లక్ష్యమన్నారు. మక్క విత్తనాలను వ్యాపారులు బహిరంగంగా అధిక ధరలకు విక్రయిస్తున్నా అధికారులు పట్టించుకోకపోవడం ఆశ్చర్యకరమన్నారు. ఈ విశయంలో జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని వెంటనే ఎంకె-30 మక్క విత్తనాల కొరతపై సమగ్ర విచారణ జరిపి ఎజెన్సీలోని కొత్తగూడ, గంగారం మండలాల మక్క రైతులందరికీ ఈ విత్తనాలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. లేనితీరుకు తమ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు జోగ రామయ్య, నరసయ్య, లక్ష్మయ్య, సురేందర్, సదానందాచారి, కిష్టయ్య, వెంకటయ్య, రామయ్య పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోట్‌పుస్తకాలు వితరణ



*మధిరరూరల్, జూన్ 22, ప్రభాతవార్త:*

మాటూరుపేట మండలపరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ గుదే రామకృష్ణ సహకారంతో నోట్‌పుస్తకాలను పంపిణీ చేశారు. శనివారం పాఠశాలలో హెచ్‌ఎం వీరయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు నోట్‌పుస్తకాలను రామకృష్ణ తండ్రి రాఘవయ్య చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు చెరుపల్లి శ్రీహరి మాట్లాడుతూ దాతలు అందించిన నోట్‌పుస్తకాలను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు కష్టపడి చదువుకోవాలని సూచించారు. నోట్‌పుస్తకాలు అందించిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఇబ్రహీం, నాగరాణి, సిబ్బంది రంగా పాల్గొన్నారు.

## విత్తనాలు కొనుగోలు చేసిన రశీదును పంటకాలం చివరి వరకు భద్రపరుచుకోవాలి



*బోనకల్, జూన్ 22, ప్రభాతవార్త*

మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామంలో పత్తి, జనుము, జీలుగు వంటి పచ్చిరొట్ట పైర్లను జిల్లా వ్యవసాయ అధికారిణి ముండ్లపాటి విజయనిర్మల శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. రైతులు విత్తనాలు కొనుగోలు చేసిన రశీదును పంటకాలం చివరి వరకు భద్రపరుచుకోవాలని సూచించారు. రశీదును భద్రపరుచుకోవడం ద్వారా జన్యు స్వచ్ఛత లోపాల వల్ల లేదా



మొలక శాతం తక్కువైనపుడు తగిన పరిహారం కోరే హక్కు రైతుకు ఉంటుందన్నారు. పచ్చిరొట్ట పైర్లు జనుము, జీలుగు సాగుద్వారా నేల సారాన్ని పెంపొందించడంతో పాటు రసాయన ఎరువులపై పెట్టే పెట్టుబడి ఖర్చు కొంతమేర తగ్గించ వచ్చున్నారు. నేలలో తగిన పదును ఉన్నపడు విత్తుకోవాలన్నారు. 60 మి.మీ వర్షపాతం నమోదు అయినపుడే పత్తిసాగుకు నేల అనుకూలంగా ఉంటుందన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారలు నమోదు చేసే పంట నమోదు ద్వారా భవిష్యత్‌లో పంటల కొనుగోలు, పంటల సాగు లెక్క ఖచితత్వం, ఎరువుల సరఫరా ప్రభుత్వ పథకాల అమలుకు ప్రామాణికంగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సర్వసుద్ది సరిత, వ్యవసాయ విస్తరణ అధికారి బద్దల కార్తీక్, రైతులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విత్తనాలు మాత్రమే అమ్మకాలు జరపాలి

*పెన్‌పహాడ్,22జూన్,ప్రభాతవార్త:*

విత్తనాల షాపుల యాజమాన్యం ,నిర్వాహకులు నాణ్యమైన విత్తనాలను మాత్రమే రైతులకు విక్రయించాలని జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్‌రెడ్డి అన్నారు.శనివారం మండల పరిధిలోని దూపహాడ్ గ్రామంలో విత్తనాల సరఫరా షాపును ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విత్తనాలను అమ్మేటప్పుడు రైతులకు బిల్లులు తప్పనిసరిగా ఇవ్వాలన్నారు.నాణ్యత లేని విత్తనాలను విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## బోడేపూడి సేవసంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం





*మధిరరూరల్, జూన్ 22, ప్రభాతవార్త:*

బోడేపూడి వైద్యసేవ సమితి ఆధ్వర్యంలో ప్రతినెలా నాల్గో శనివారం ఉచిత వైద్యశిబిరం కార్యక్రమంలో భాగంగా శనివారం మధిర బోడేపూడి భవనంలో వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ శిబిరంలో ప్రముఖ వైద్యనిపుణులైన చెరువుపల్లి ప్రసాద్, షరీఫ్, ఖమ్మం శరత్ మాక్సీ విజన్ సూపర్ స్పెషాలిటీ కంటి వైద్యులు పాల్గొని వైద్యసేవలందించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు శీలం నర్సింహారావు, మండవ ఫణీంద్రకుమారి, మందా సైదులు, పాపినేని రాంనర్సయ్య, తేలప్రోలు రాధాకృష్ణ, పడకంటి మురళీ, మద్దాల ప్రభాకర్, వడ్రాణపు మధు, విల్సన్, రామ్‌కిషోర్, శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

## జలదాతకు సన్మానం



*మధిరరూరల్, జూన్ 22, ప్రభాతవార్త:*

మధిర ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో ప్రయాణీకుల సౌకర్యార్థం 70రోజులపాటు చలివేంద్రాన్ని ఏర్పాటుచేసి తాగునీరందించిన ఆర్కే పౌండేషన్ రెస్క్యూటీంను డిపో మేనేజర్ శంకరావు అభినందించారు. శనివారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్‌లో ఆర్కేరెస్క్యూటీంతోపాటు సహకరించిన దాతలను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మేనేజర్ శంకర్‌రావు మాట్లాడుతూ బస్టాండ్‌కు వచ్చే ప్రయాణీకుల దాహార్తిని తీర్చేందుకు సహకరించిన వారందరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దాతలు బొల్లెద్దు సంధ్య, అరుణకుమారి, కోనా కలెక్షన్స్ అధినేత కోనా ఈశ్వర్, వాసవీ హాస్పిటల్స్ అధినేత డాక్టర్ మల్లికార్జున, డాక్టర్ దోర్నాల రామకృష్ణ, జ్యోతి పాల్గొన్నారు.

### తాగునీటి సమస్యను పరిష్కరించిన సీపీఐ నాయకుడు

*మధిరరూరల్, జూన్ 22, ప్రభాతవార్త:*



మధిర మునిసిపాలిటీ పరిధిలోని ఆరోవార్డు మడుపల్లి యాదవ్‌బజార్‌లో గత కొంతకాలంగా మంచినీటి సమస్యతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మంచినీటి సమస్యను పరిష్కరించాలని కౌన్సిలర్‌కు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోలేదు. దీంతో ప్రజలు సీపీఐ నాయకుడు సత్యనారాయణ దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన సత్యనారాయణ మునిసిపాలిటీ అధికారులతో మాట్లాడి చేతిపంపు మరమ్మతులు చేయించారు. దీంతో ఆవార్డు ప్రజలు సత్యనారాయణకు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రతి హామీని అమలు చేయడమే కాంగ్రెస్ లక్ష్యం



ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:

కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతుందని యంపిపి చీమల నాగరత్నమ్మ, వైఎస్ఎంపీపీ మండల రామ్మహేశ్, పట్టణ అధ్యక్షుడు దొడ్డ డానియేల్ మండల నాయకులు సువర్ణపాక సత్యనారాయణ అన్నారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర క్యాబినేట్ రైతు రుణమాఫీకి అంగీకారం తెలపడం సంతోషకరమని ఈ నిర్ణయంతో రాష్ట్ర రైతులు ఎంతో హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వం మాదిరిగా మాయమాటలతో అమలుకు నోచుకోని ఎన్నో హామీలను గుప్పించి ప్రజలను మోసం చేశారని ఆరోపించారు. రాష్ట్రంలో సిఎం రేవంత్ రెడ్డి మంత్రి వర్గంతో అహర్నిశలు ప్రజల శ్రేయస్సు, సంక్షేమపథకాల అమలు, అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారని పేర్కొన్నారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ఆరుగ్యాంరెంటీలను అమలు చేస్తూనే రుణమాఫీకి లైన్ క్లియర్ కావడం పట్ల రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ పార్టీపై మరింత భరోసా కలుగుతుందని అన్నారు. వరంగల్‌లో జరిగిన రైతు డిక్లరేషన్ సభలో అగ్రనేత రాహుల్ గాంధీ ఇచ్చిన రైతు రుణమాఫీని నేడు అమలుచేసేందుకు సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ముందడుగు వేయడం పట్ల ప్రజలు స్వాగతిస్తున్నట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేకనే తప్పుడు ప్రచారాలు చేస్తూ పబ్బం గడుపుతున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ పనితీరుకు నిదర్శనమే పార్లమెంట్ ఎన్నికల ఫలితాలని తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు బోళ్ల సూర్యం, జాఫర్, చిల్లా శ్రీనివాస్, పూనెం సురేందర్, శారదా, మూతి కృష్ణ, జానీబాబా తదితరులు పాల్గొన్నారు.

# సేవా కార్యక్రమాలతో సంతోషంగా ఆర్యవైశ్య యువత

## -వాసవి క్లబ్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు



ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:

సేవా కార్యక్రమాలలో పాల్గొంటూ ఆర్య వైశ్య యువత సంతోషంగా మరిన్ని సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలనే ఉత్సాహంతో ముందుకు వెళ్తున్నారని వాసవి క్లబ్, ఆర్యవైశ్య సంఘం నేతలు పేర్కొన్నారు. శనివారం డాన్ టూ డెస్క్ కార్యక్రమంలో బాగంగా పట్టణంలో పలు సేవా కార్యక్రమాలను చేపట్టారు. ఈ కార్యక్రమానికి వాసవి క్లబ్ ముఖ్య అతిథులుగా నరసారావుపేట, మధిర పట్టణాల నుంచి పొట్టి హనుమంతరావు, కేతేపల్లి సతీశ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముందుగా హరిహర క్షేత్రంలోని కన్యకాపరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజా కారక్రమాలన నిర్వహించారు. అనంతరం వీధివ్యాపారం చేసుకునే పలువురికి ఎండ, వానల నుంచి రక్షణగా ఉండేందుకు గొడుగులను, విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులు, బ్యాగ్‌లు అందజేశారు. పోలీసు శాఖలో పనిచేసే హోంగార్డులకు మాస్కులను, టవల్స్ ను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని దానాల్లో నేత్ర దానం గొప్పదని అందులకు నేత్రదానం చేసేవిధంగా సమాజంలో ప్రతి ఒక్కరిలో చైతన్యం తీసుకొచ్చేలా కృషి చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు ముందుకు తీసుకెళ్లేలా 10 మంది కొత్తవారిని చేర్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ప్రధాన కార్యదర్శి యెలుగూరి మధుబాబు, కోశాధికారి సైఫా రాజశేఖర్, ఆద్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు ఆర్వపల్లి రాధాకృష్ణ, కండే రమేశ్. రామిడి శంకర్, గందె సురేశ్, తాటిపల్లి సుబ్బారావు, జొన్నల ఉపేందర్, జయశంకర్, చిదిరాల లింగయ్య, కండె శ్రీనివాస్, నరేంద్రుల అనుబాబు పాల్గొన్నారు.

# మాజీ మున్సిపల్ చైర్మెన్ మడత రమకు మాతృ వియోగం





ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:

ఇల్లెందు మాజీ మున్సిపల్ చైర్మెన్ మడత రమావెంకట్‌గౌడ్ తల్లి బాలసాని సరోజమ్మ అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ వైద్యచికిత్సలు పొందుతున్నప్పటికీ ఆరోగ్యం పూర్తిగా క్షీణించడంతో మరణించారు. మడత రమావెంకట్‌గౌడ్ మరణ వార్త తెలుసుకుని ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య వరంగల్‌లోని వారి నివాసానికి చేరుకుని భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అంతే కాకుండా తల్లి మృతితో శోకసంద్రంలో ఉన్న రమావెంకట్‌గౌడ్‌ను ఎమ్మెల్యే కోరం కనకయ్య ఓదార్చి ధైర్యాన్ని నింపారు. మడత రమావెంకట్ గౌడ్ తల్లి మృతి విషయం తెలుసుకుని ఇల్లెందుకు చెందిన వెంకట్ గౌడ్ అభిమానులు, మాజీ కౌన్సిలర్లు కమల్‌కోరి, బాధావత్ సరోజ, మాజి వైస్ ఛైర్‌మెన్ బాసశ్రీనివాస్, కొర్లపాటి కిరణ్ తదితరులు వెళ్లి నివాళులు అర్పించారు.

ఇల్లెందు మాజీ మున్సిపల్ చైర్మెన్ మడత రమావెంకట్‌గౌడ్ తల్లి మృతి వార్త తెలుసుకుని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మెన్ దిండిగాల రాజేందర్, నభి, గిన్నారపు రాజేశ్ తదితరులు నివాళులు అర్పించారు.

## కార్మికులపై పనిభారం తగ్గించాలని వినతి

ఇల్లందు,అర్బన్,జూన్, ప్రభాతవార్త22:

మున్సిపల్ కార్మికులకు రోజురోజుకు పనిభారం పెరిగిపోతుందని వేతనాలు మాత్రం సకాలంలో ఇవ్వటం లేదని తక్షణమే కార్మికులపై పెంచుతున్నపనిభారాన్ని తగ్గించాలని డిమాండ్ చేస్తు ఇఫ్టూ అద్వర్యంలో మున్సిపల్ అధికారులకు శనివారం ఇఫ్టు అధ్వర్యంలో వినతిపత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగఇఫ్టూ నాయకుడు యాకుబ్‌షావళి మాట్లాడుతూ, ఆదివారం కుడా రెస్టు లేకుండా ప్రత్యేక పని పేరిట కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు వాపోయ్యారు. వేతనాలు సకాలంలో ఇవ్వలేని మీరు పనిభారం ఎందుకు మోపుతున్నరన్నారు. పీఎఫ్, హెల్త్ ఇన్సురేన్సు వంటి అమలు చేయటంతో పూర్తిగా విఫలం చెందిదన్నారు. తక్షణమే సమస్యలను పరిష్కరించాలని డిమార్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయని కృష్ణ, వెంకటేశ్వర్లు, సంధ్య, ఎల్లబాయి, రాములు, దాసు, వీరస్వామి, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కరుణాకర్‌రెడ్డి మృతిపట్ల పలువురి సంతాపం

ఇల్లందు,అర్బన్,జూన్, ప్రభాతవార్త22:



మండలంలోని లచ్చగూడెం గ్రామానికి చెందిన పెండ్లి కరుణాకర్‌రెడ్డి మృతి పట్ల లచ్చగూడెం గ్రామంతో పాటు చుట్టు ప్రక్కల గ్రామస్తులు శోకసముద్రంలోమునిగిపోయ్యారు. అయన మరణ వార్త విన్న గ్రామస్తులు తీవ్రదిగ్భ్రాంతికి లోనయ్యారు. ప్రజాసమస్యలపై తన దైన శైలిలో అదికారులతో పోరాటం చేసిప్రజలకు, రైతులకు అవసరమై పనులు చేసిన వ్యక్తి మరణం గ్రామానికి తీరనిలోటు అని గ్రామస్తులు కన్నీటి పర్యంతమైయ్యారు. ఇదిఇలా ఉండగ అయన మరణం పట్ల ఎన్డీ నాయకులు సంతాపం వ్యక్తం చేస్తున్న అయన మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళిలర్పించారు. సంతాపం తెలిపినవారిలో సంగయ్య, వెంకన్న, రమనయ్య, వెంకన్న, శ్రీను, మాధవ్, వెంకన్న, శంకర్, రాంచందర్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో నోట్ పుస్తకాల పంపిణీ



గుండాల, ప్రభాతవార్త:

వాసవి క్లబ్ గ్రీన్ ఫీల్డ్స్ గుండాల ఆధ్వర్యంలో డాన్ టు డస్క్ సేవా కార్యక్రమంలో భాగంగా గుండాల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పలకలు, పెన్నులు వితరణగా అందజేశారు. శనివారం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు మానాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 2024 సేవా కార్యక్రమాల్లో బాగంగా అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలోనే ప్రభుత్వ పాఠశాలల చదువుతున్న పేద విద్యార్థులకు పెన్నులు, నోట్ పుస్తకాలు, పలకలతో పాటు స్కూల్ యూనిఫామ్‌ను అందించనున్నట్లు తెలిపారు. వాసవి క్లబ్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కర్యాక్రమంలో వాసవి క్లబ్ సభ్యులు తవిడిశెట్టి నాగరాజు, తవిడిశెట్టి రాంబాబు, మానాల వీరన్న, మానాల శ్రావణ్, నాగ మల్లయ్య, గోలి కిరణ్, పాలడుగు భరత్, తాటికోండ వీరన్న, గౌరిశెట్టి శరన్, ఉపాధ్యాయులు నారాయణమ్మ, మంజుల, రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

## తెలంగాణ క్రీడా పాఠశాలల్లో ప్రవేశాలకు ఎంపికలు

గుండాల, ప్రభాతవార్త:

తెలంగాణ క్రీడా పాఠశాలలైన హకీంపేట్(హైదరాబాద్), కరీంనగర్, ఆదిలాబాద్ నందు 4వ తరగతి ప్రేశాలకై ఈ నెల 24వ తేదీన టీఎస్‌టీడబ్ల్యూఆర్ఎస్ గుండాల పాఠశాల నందు ఎంపికలు జరగనున్నట్లు ప్రిన్సిపల్ హరిక్రిష్ణ తెలిపారు. ఈ మేరకు శనివారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. గుండాల మండల వ్యాయామ ఉపాధ్యాయులచే ఎంపికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ఎంపికల్లో ప్రభుత్వ పాఠశాలల్లో ప్రస్తుతం 4వ తరగతి చుదువుతున్న అన్ని కులాలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు పాల్గొనాలని పేర్కొన్నారు. ఎంపికల్లో పాల్గొనే విద్యార్థులు ఆధార్ కార్డు ఒరిజినల్‌తోపాటు జిరాక్స్, స్టడీ సరిఫికెట్, డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికెట్, 3వ తరగతి మార్కుల ప్రోగ్రస్ రోపోర్టు, 4 పాస్‌ఫోటోలు, కుల ధ్రువీకరణ పత్రాలు తీసుకుని రావాలని పేర్కొన్నారు.

## ఓలంపిక్ క్రీడాజ్యోతికి స్వాగతం పలికిన డీఎస్పీ




ఇల్లందు,అర్బన్,జూన్, ప్రబాతవార్త21:

నేడు ఓలంపిక్ డే సందర్భంగ ఒక రోజుముందుగానే ఇల్లందుకు చేరుకున్న ఓలంపిక్ జ్యోతికి డీఎస్పీ చంద్రభాను, సీఐ సత్యనారయణ, క్రీడాకారులుఘనంగ స్వాగతం పిలికారు. ఈ సందర్భంగ డీఎస్పీ మాట్లాడుతూ, యువత విద్యతోపాటు క్రీడలపై మక్కువ పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. చెడువ్యసనాలకు దూరంగా ఉండాలని మత్తు పదార్థలకు బానిస కావద్దన్నారు. విద్యార్థి దశ నుంచే విద్యతోపాటు వారిక మక్కువగా ఉన్న క్రీడలపై పట్టు సాధిస్తుముందుకు సాగాలన్నారు. జిల్లా స్థాయి నుంచి ఓలంపిక్ స్థాయికి ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## సైనిక్ స్కూల్‌కు ఎంపికైన లలిత్ కుమార్

*శాలిగౌరారం ప్రభాతవార్త:*



నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఆధ్వరనంయలో నిర్వహించిన ఆల్ ఇండియా సైనిక్ ఎంట్రెన్స్ ఎగ్జామ్ రిలీజ్ చేసిన మెరిట్ లిస్టు ఫలితాలలో నల్గొండ జిల్లా శాలిగౌరారం మండలం అడ్లూరు గ్రామానికి చెందిన గరిగంటి శంక రయ్య కుమారుడు గరిగంటి లలిత్ కుమార్ ఐదవ తరగతిలో ఎగ్జామ్ రాసి ఉత్తీర్ణతై సీటు సాధించడం జరిగింది. సామాన్య కుటుంబంలో పెరిగి చదివి దేశ భద్రత సంరక్షణ కాపాడేటువంటి సైనిక్ స్కూల్లో సీటు రావడం పట్ల తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థి తల్లిదండ్రులకు ప్రత్యేకంగా గ్రామస్తులు అభినందనలు తెలియజేశారు. ఇంకా ఉన్నత విద్యా కొరకు సైనిక్ స్కూల్లో ప్రవేశించి చదువుతూ దేశభద్రత సంరక్షణలో పాల్గొనాలని కొనియాడారు.

## ll క్వింటాల పిడిఎస్ బియ్యం పట్టివేత, కేసు నమోదు

*తిరుమలగిరి ప్రభాతవార్త:*

తిరుమలగిరి మండలంలోని రాజా నాయక్ తండలో మాలోత్ రంగమ్మ యొక్క ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన 11 క్వింటాల పిడిఎస్ బియ్యాన్ని నమ్మదగిన సమాచారం మేరకు తిరుమలగిరి ఎస్ఐ తన సిబ్బందితో వెళ్లి పట్టుబడి చేసి అట్టి పీడిఎస్ బియ్యాన్ని అక్రమంగా నిలువ ఉంచిన ధరావత్ బిచ్చ తండ్రి అనుమ వ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారించగా తాను చుట్టుపక్కల గ్రామాలలో తిరుగుతూ ప్రభుత్వం పేదలకు పంపిణీ చేసిన పిడిఎస్ బియ్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేస్తూ, ఇతర ప్రాంతాలలో అధిక ధరలకు విక్రయిస్తూ ప్రభుత్వాన్ని ప్రజలను మోసం చేస్తూ అక్రమ లాభం పొందుతున్నట్టు చెప్పాడు. ఆ వ్యక్తిపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నమని ఎస్ఐ సత్యనారాయణ తెలిపారు. ఆయన వెంట పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారని ఆయన తెలిపారు.

## కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి

### -తెలంగాణ ఉద్యమకారుడు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓరుగంటి సత్యనారాయణ

*తుంగతుర్తి, జూన్ 22 ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర సాధనకై అలుపెరగని పోరాటం చేసిన దీరుడు, పేదల పెన్నిది, అపద్బాందవుడు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు మంత్రి పదవి ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుడు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒరుగంటి సత్యనారాయణ అనా న్నరు. శనివారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల ప్రయోజనాల దృష్ట్యా ఒకేసారి రూ. 2లక్షల రుణమాఫీ ఈ క్యాబినేట్‌తో ఆమోదం తెలపడం హర్షించదగ్గ విషయమని అన్నారు. ఉమ్మడి జిల్లాలో ప్రస్తుతం కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డిలకు మంత్రి పదవులు రావడం మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్ సహకారంతో జోరుగా ప్రత్యేక నిధులతో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి. ఏది ఏమైనా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి రావాలని కాంగ్రెస్ పార్టీ నాయకుల, కార్యకర _లు మనస్పూర్తిగా కోరుకుంటూ తుంగతుర్తి నియోజకవర్గం పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందుటకు నాంది పలుకుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## సోనియా, రేవంత్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం

*వలిగొండ ప్రభాతవార్త:*



కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ చేస్తున్న సందర్భంగా శనివారం పట్టణంలోని రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద సోనియా గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి, సహదేవ్, వెంకన్న గౌడ్, ప్రభాకర్, మైసొల్ల యాదగిరి, సత్తిరెడ్డి, స్వామి, ప్రమోదు, వరుణన కుమార్, పాండు, జంగారెడ్డి, దేగల అంజయ్య, గణేష్, సాయికుమార్, రైతులు, పాల్గొన్నారు.

## మహిళను పరామర్శించిన ఎమ్మెల్యే జారె





*దమ్మపేట, జూన్ 22 ప్రభాతవార్త:*

ఖమ్మం ప్రభుత్వ వైద్యశాలలో ఆపరేషన్ చేపించుకున్న మహిళను అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ శనివారం పరామర్శించారు. దమ్మపేట మండల పరిధిలోని నాచారం గ్రామానికి చెందిన జల్లిపల్లి నాగమణి గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతూ ఖమ్మంలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతుండగా పరిస్థితి విషమించి హైదరాబాద్ తీసుకువెళ్ళమని అక్కడ సూచించిన సందర్భంలో వారు ఎమ్మెల్యే జారెను సంప్రదించారు. ఈ క్రమంలో ఖమ్మం ప్రభుత్వ వైద్యశాలకు వెళ్ళమని నాగమణి కుటుంబ సభ్యులకు తెలిపిన వెంటనే వారు అక్కడ అడ్మిట్ కాగా కార్డియాలజిస్ట్ డాక్టర్ సీతారాం తన వైద్య బృందంతో అత్యంత శ్రమించి గుండె సర్జరీ చేసి స్టంట్ వేసి ఆ మహిళ ప్రాణాలు నిలిపారు. ఈ సందర్భంగా శనివారం హాస్పిటల్‌కు వెళ్ళిన ఎమ్మెల్యే జారె నాగమణిని పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించి అనంతరం ప్రాణాపాయ స్థితిలో ఉన్న మహిళకు మెరుగైన చికిత్స చేసి ప్రాణాలు నిలిపిన ప్రభుత్వ వైద్య బృందాన్ని జారె ప్రత్యేకంగా అభినందించారు. అలాగే అశ్వారావుపేట నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే ద్వారా ఏ పేషెంట్ ఖమ్మం ప్రభుత్వ వైద్యశాలకు పంపినా దగ్గరుండి అన్ని చూసుకొని మెరుగైన చికిత్స అందించడానికి ఎల్లప్పుడూ ప్రతీ పేషెంట్‌కు సహాయ పడుతున్న ల్యాబ్ టెక్నీషియన్ కిరణ్ కుమార్‌ని కూడా ప్రత్యేకంగా అభినందించి కృతజ్ఞతలు తెలిపారు.

## బొగ్గు బ్లాకుల వేలంపాట ఆపాలి



*దమ్మపేట, జూన్ 22 ప్రభాతవార్త:*

బొగ్గు బ్లాకుల వేలంపాట ఆపాలని, సింగరేణి బొగ్గు బ్లాకులు సింగరేణికి కేటాయించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ డిమాండ్ చేశారు. శనివారం మండల పరిధిలోని మందలపల్లి గ్రామంలో మద్యాహ్నభోజన కార్మికుల ఆధ్వర్యంలో బొగ్గు బ్లాకుల ప్రైవేటీకరణను నిరశిస్తూ ప్లకార్డులతో నిరసన ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా పిట్టల అర్జున్ మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం అడ్డగోలుగా సిరుల సింగరేణిని దొడ్డి దారిన ప్రైవేటీకరణ పేరుతో పారిశ్రామిక వేత్తలకు అప్పగించడం దుదర్‌ృష్టకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో జయ, నాగేంద్ర, అరుణ, దేవమాత, హారిక తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్‌యుఐ నాయకులు వినతిపత్రం అందజేత



*ఆలేరు ప్రభాతవార్త:*

ఆలేరులో ప్రైవేట్ పాఠశాలలు అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ శుక్రవారం ఎన్ఎస్‌యుఐ పట్టణ అధ్యక్షులు కుండే శివ ఆధ్వర్యంలో ఆలేరు మండల విద్య అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కుండే శివ మాట్లాడుతూ.. విద్యా అధికారులు నిబంధనలు తుంగలో తొక్కుతున్నారని ఆరోపిస్తున్నారు. దౌర్జన్యమే ధ్యేయంగా డొనేషన్లు, స్పెషల్ ఫీజులు, బస్సు ఫీజులు, యూనిఫామ్, పుస్తకాల ఫీజులని, వివిధ రకాల పేరుతో తల్లిదండ్రులను మానసికంగా వేధిస్తూ అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో ౧ ఆలకుంట్ల దుర్గప్రసాద్, నాయకుడు వినయ్, దిలీప్, చింటూ, సన్నీ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




**అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి**

## సెంట్రల్ లైటింగ్ కి మోక్షంఎప్పుడో ?



*దమ్మపేట,ఏజెన్సీ,జూన్,22,ప్రభాతవార్త*

;గత ప్రభుత్వ హయంలో మందలపల్లి నుండి దమ్మపేట జయలక్ష్మి ధియేటర్ వరకు సెట్రల్ లైటింగ్ పనులను బిఆర్ఎస్ ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరావు సంవత్సర కాలం క్రితం నియోజకవర్గ మైన అశ్వారావుపేటతో పాటు దమ్మపేట,ముల్కలపల్లి మండల కేంద్రలో సెంట్రల్ లైటింగ్ పనులు మంజురు చేయించారు.మంజూరు చేసిన వెనువంటనే పనులు ప్రారంభించారు.ఇంకేముంది దమ్మపేటకు మహర్దశ వచ్చేసిందని సెట్రల్ లైటింగ్ తో విద్యుత్ వెలుగులు ఖాయమని ప్రజలు అందరు సంతోషపడ్డారు.సంతోషం ఎన్ని రోజులో పట్టలేదు.పనులు ప్రారంభించిన కొద్ది రోజులలోనే అసెంబ్లీ ఎన్నికల హడవిడి మొదలయింది.ఇంకేముంది సెంట్రల్ లైటింగ్ పనులకు బ్రేకు పడింది.ఇప్పటి కి సెంట్రల్ లైటింగ్ పనులు మంజురై సంవత్సరకాలం గడిచింది.ఇప్పటి వరుకు ఆర్ అండ్‌బి ఆధికారులు ఇటు వైపు చూసిన దాఖలాలు లేవు.ఎందుకని సెంట్రల్ లైటింగ్ పనులు ఖజనలో డబ్బు లేక ప్రారంబించా లేదా లేక మరెదైన కారణమా అనేది వేయి డాలర్ల ప్రశ్న.గత ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ తరపున ఎమ్మెల్యేగా పోటి చేసి విజయం సాధించిన జారె ఆదినారాయణ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే సెంట్రల్ లైటింగ్ పనులు పూర్తి చేస్తానని హామీనిచ్చారు.ప్రభుత్వం ఏర్పాడిన 6 నెలు కావస్తున్న మొన్నటి వరకు పార్లమెంట్ ఎన్నికలతో కోడ్ అమలులో ఉండటం వల్ల ఎటు వంటి పనులు చేపట్టలేదు,అందున పార్లమెంట్ ఎన్నికలలో ప్రచారంలో ఎమ్మెల్యే బిజిగా ఉన్నారు. ప్రస్తుతానికి ఎటువంటి ఎన్నికలు లేనందునా సెంట్రల్ లైటింగ్ పనులను సంబంధిత ఆధికారులతో మాట్లాడి సెంట్రల్ లైటింగ్ పనులు పూర్తి అయ్యేవిధంగా చర్యలు చేపట్టలని గ్రామస్తులు కోరుతున్నారు.

## మృతుడి కుటుంబానికి పూర్వ విద్యార్థుల సాయం



*గూడూరు, జూన్ 22, ప్రభాతవార్త*

మండలంలోని చక్రుతండాకు చెందిన అజ్మీర మల్లానాయక్ ఇటీవల మృతి చెందగా ఆయనతో పాటు కలిసి చదువుకున్న చిన్ననాటి స్నేహితులు అతని కుటుంబ సభ్యులకు తమ తోడ్పాటునందించారు. ఎస్ఎస్‌సి 2003-04 బ్యాచ్‌కు చెందిన మల్లానాయక్ మిత్రులు అతని అకాల మృతి పట్ల ఆవేదన చెందారు. అతని కుటుంబానికి ఏదోవిధంగా సాయపడాలన్న తలంపుతో ఆర్థిక తోడ్పాటునందించేందుకు నిశ్చయించుకున్నారు. తలాకొంత సర్దుబాటు చేయగా అయిన మొత్తం రూ.85,409లను శనివారం మల్లానాయక్ కుటుంబ సభ్యులకు అందజేసారు. అతని ఇంటికి వెళ్లిన పూర్వ విద్యార్థులు కుటుంబ సభ్యులను పరామర్శించి మల్లానాయక్‌కు నివాళులర్పించారు. నిరుపేద కుటుంబానికి చెందిన మల్లానాయక్ అకాల మరణంతో అతని కుటుంబం ఇబ్బందుల్లో పడిందని, ప్రభుత్వం ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేసారు. ఆర్థికసాయాన్ని అందించిన వారిలో చీర కుమార్, దేవ, చందర్, సుందర్, కోటియా, వనిత, మంగీలాల్, సంపత్, సాంబయ్య, వీరన్న, భిక్షపతి, అనిల్, భోజ్యా, అశోక్, సురేష్ తదితరులు ఉన్నారు.

# ఒకే దఫాలో రుణమాఫీపై రైతాంగం హర్షం

**దమ్మపేట రూరల్, ప్రభాతవార్త :**
రైతాంగం ఎప్పటినుండో కలలు కంటున్న ఫదకం కోసం శుక్రవారం ఎట్టకేలకు తెరపడింది.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన క్యాబినేట్ సమావేశంలో రైతులకు 2 లక్షల రుణమాఫీపై తీసుకున్న నిర్ణయం పట్ల మండలంలోని రైతాంగం హర్షం వ్యక్తం చేస్తుంది.ఒకే దఫాలో 2 లక్షల రుణమాఫీ కి తెలంగాణ మంత్రి వర్గం ఆమోదం తెలపడం పట్ల రైతులపై ఉన్న ప్రేమానురాగాలు మరికొంచెం పెరిగాయని మండల రైతులు సంతోసం వ్యక్తం చేస్తున్నారు. గత పదేళ్ళ పాలనలో గత పాలకులు చేసిన అధిక అప్పుల వలన రైతులకు రుణమాఫీ చేయడం కొంతమేరకు ఆలస్యమైనప్పటికీ , మంత్రి వర్గం మొత్తం కుదుటపడి సర్దుకొనేంత సమయం కూడా ఇవ్వకుండా ప్రతిపక్ష పార్టీ నాయకులు అధికార పార్టీ నేతలపై పలుమార్లు విమర్శలు చేయడం ఎంతవరకు సమంజసమని కొందరు రైతులు ప్రశ్నిస్తున్నారు. కాంగ్రెస్ పాలనలో ఇచ్చిన మాట నిలబెట్టుకునే సాంప్రదాయం కొనసాగుతుందని, అందువల్లనే ఎటువంటి ఒడుదుడుకులు ఎదురైనా సరే లెక్కచేయకుండా పార్టీ అధ్యక్షురాలు సోనియాగాంధీ పట్టుదలతో రైతులకు రుణమాఫీ చేయాలని నిర్ణయం తీసుకోవడం ఎంతో శుభసూచకమని అన్నారు. ఇదే విషయమై అఖిలభారత కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రాహుల్‌గాంధీ 2022 మే6 వతేదీన వరంగల్ సభలో రైతు డిక్లరేషన్ సభలో రుణమాఫీ పై హామీ ఇచ్చారని, అందుకే క్యాబినేట్ నిర్ణయం తీసుకొని ఆచరణలో పెట్టడం అనేది రైతులపై ఉన్న ప్రేమను చూపుతుందన్నారు. గత పదేళ్ళలో ఆనాటి ప్రభుత్వం రెండు దఫాలుగా చేసిన రుణమాఫీని పరిశీలిస్తే మొదటి దఫాలో 16 వేల కోట్లు, రెండవ దఫాలో 12 వేల కోట్లు మొత్తం కలిపి 28 వేల కోట్ల వరకే రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు రుణమాఫీ చేయకలిగిందని రైతులు పేర్కొన్నారు. కానీ నేటి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వంలో రుణమాఫీ కోసం దాదాపుగా 31 వేలకోట్ల రూపాయల మేరకు అవసరమున్నట్లు క్యాబినేట్ నిర్ణయించడం సంతోషకరమని రైతులు తెలిపారు. అంతేగాక గత పాలకులు పదేళ్ళు పాలించినా రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయలేదని, 8 నెల కాంగ్రెస్ పాలకులు




మాత్రం రైతులకు ఇచ్చిన ఒకే దఫాలో 2లక్షల రుణమాఫీ అనే మాటను నిలబెట్టుకోబోతున్నారని రైతులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ విషయమై స్థానికంగా ఉన్న వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవిన్యూ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కు , స్థానిక అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ కు మండలంలో ఉన్న రైతులు అభినందనలు తెలిపారు. .....

**వడ్డీలు అధికంగా చెల్లించాల్సి వచ్చేది : యరగొర్ల రాధాకృష్ణ (రైతు )-నాచారం**



నేను గత కొన్ని సంవత్సరాలుగా వ్యవసాయం చేస్తున్నాను. బ్యాంకులలో వ్యవసాయ పెట్టబడికోసం అప్పులు తీసుకుంటే వడ్డీలు అధికంగా చెల్లించాల్సి వచ్చేది. గత కాంగ్రెస్ హయాంలో కొంతమేరకు వడ్డీలు మాఫీ అయ్యేవి. నూతనంగా తెలంగాణ ఏర్పాటు తర్వాత వచ్చిన టిఆర్ఎస్ పాలనలో లక్ష వరకు మాఫీ అవుతాయన్నారు. అవికూడా రెండు దఫాలుగా చేస్తామని చేయలేదు. ఈ ప్రభుత్వంలో 2 లక్షల రుణమాఫీ పై రాష్ట్ర మంత్రి వర్గం ఆమోదం తెలపడం ఎంతో సంతోషంగా ఉంది. "

**రైతులకు ఏక కాలంలో 2 లక్షల రుణమాఫీ చేయడం అభినందించ దగ్గ విషయం : యర్రా వసంతరావు, -గండుగులపల్లి (రైతు)**



గత ఉమ్మడి తెలంగాణ లో వ్యవసాయం ఎంతో ఆధరణ పొందింది. అప్పటి కాంగ్రెస్ పాలనలో రైతులకు ఉచిత కరెంట్ ఇవ్వడం ఎంతో సంతోషం. అదే మాదిరిగా ఈ నాటి కాంగ్రెస్ పాలకులు రైతులు పడుతున్న ఇబ్బంధులను దృష్టిలో ఉంచుకొని అధిక వడ్డీలతో బాధపడే రైతులకు ఏక కాలంలో 2 లక్షల రుణమాఫీ చేయడం అభినందించ దగ్గ విషయంగా చెప్పవచ్చు. అందుకు కృషి చేసిన రాష్ట్ర మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు కు ప్రత్యేక ధన్యవాదములు "

**చాలా ఆనందంగా ఉంది : ఎల్లిన రాఘవరావు, సొసైటీ చైర్మన్ -నాచారం (రైతు)**



" వార్తలలో, మీడియా ప్రసారాలలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన సందేశాత్మక ప్రకటన చూసి మండలంలో ఉన్న రైతులందరూ ప్రత్యేకంగా నాకు ఫోన్ లు చేస్తున్నారు. వారి మాటలు వింటుంటే నాకు కూడా చాలా ఆనందం కలిగింది. ఒకే దఫాలో రైతులకు 2 లక్షల రుణమాఫీ చేయడమంటే చాలా ధైర్యంతో కూడిన నిర్ణయం తీసుకున్నారని చెప్పవచ్చు. ఎందుకంటే అసలే అప్పుల్లో ఉన్న తెలంగాణ రాష్ట్రంలో ఇంతటి బడ్జెట్ ను బరించడమంటే అది కాంగ్రెస్ నాయకులకు మాత్రమే చెల్లుబాటు అవుతుంది. 2 లక్షల రుణమాఫీతో రైతులందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. "

**రుణమాఫీ పై క్యాబినేట్ ఆమోదం ప్రకటించడం పట్ల యువత మొత్తం హర్షం : కాకా రమేష్ యువజన నాయకులు -అంకంపాలెం**



" కాంగ్రెస్ పాలన వచ్చి గట్టిగా 8 నెలలు కూడా కాలేదు. ఈ లోగానే నిరుద్యోగులకు నోటిఫికేషన్లు వడ్డాయి. కానిస్టేబుల్స్ సెలక్షన్స్, గ్రూప్ 2, డియస్సీ, ఆరోగ్యశాఖ లో 5,348 పోస్టులకు నియామక పత్రాలను అందించడం, ఇలా నిరుద్యోగులకు అవసరమైనవి చేస్తూనే ,మరొక పక్కన రైతాంగానికి ఒకే దఫాలో 2 లక్షల రుణమాఫీ పై క్యాబినేట్ ఆమోదం ప్రకటించడం పట్ల యువత మొత్తం హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆగష్టు 15 లోగా ఈ పథకం అమలు జరిగేలా చర్యలు తీసుకోవడం పట్ల అభినందనలు తెలియజేస్తున్నారు. "

---

# భళా ... మాస్టర్ సురేష్‌బాబు...!

**-ఒకే సారి మూడు పదోన్నతులు సొంతం**
**-భద్రాద్రి ఏజెన్సీకే ఖ్యాతి తీసుకువచ్చిన మాస్టర్**
**-ప్రశంసల జల్లు కురిపిస్తున్న సహచరమిత్రలోకం**

**భద్రాచలం, ప్రభాతవార్త :**



ఒకేసారి మూడు పదోన్నతులు ...! ఆశ్చర్య పడుతున్నారా ...? ఇది నిజమే ...! ఓ మాస్టర్ విషయంలో ఇది సాధ్యమైంది ...! అందులోనూ ఏజెన్సీ టీచర్ ...! ఫిజికల్ సైన్స్, మ్యాథ్స్, ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎంలో సురేష్‌బాబు పేరు ఖరారు కావడంతో సర్వత్రా చర్చనీయాంశం అయ్యింది ...! ఇందుకు సంబంధించిన ఆశ్చర్యకరమైన విషయాలు తెలుసుకోవాలంటే ప్రభాతవార్త అందిస్తున్న ఈ ప్రత్యేక కథనం చదవాల్సిందే ....

**-తోటమళ్ళ సురేష్‌బాబుకు ఒకేసారి మూడు ప్రమోషన్‌లు**

భద్రాచలం పట్టణానికి చెందిన తోటమళ్ళ సురేష్‌బాబుకు ప్రభుత్వం విడుదల చేసిన పదోన్నతుల బదిలీలలో ఒకేసారి మూడు పదోన్నతులు లభించడం విశేషం. స్థానిక ఏఎంసీ కాలనీ ప్రాథమిక పాఠశాలలో ఎస్‌జీటీ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న సురేష్‌బాబుకు జిల్లా స్థాయిలో ఫిజికల్ సైన్స్ విభాగంలో మొదటి స్థానం, గణితంలో రెండవ స్థానం, ఎల్ఎఫ్ఎల్‌హెచ్ఎంలలో 41 స్థానం లభించింది. ఒకేసారి మూడు ప్రమోషన్‌లు సురేష్‌బాబును రాగా ... చర్ల మండలం తేగడ జడ్పీహెచ్ఎస్‌లో ఫిజికల్‌సైన్స్ స్కూల్ అసిస్టెంట్ టీచర్ పోస్టును ఎంపిక చేసుకుని విధుల్లో జాయిన్ అయ్యారు. 1998 డీఎస్సీ లో సురేష్‌బాబు 123వ ర్యాంకు పొంది ఎస్‌జీటీ టీచర్‌గా నియమితులయ్యారు. తొలిపోస్టు కుక్కునూరు మండలం అమరారం హై స్కూల్‌లో పనిచేశారు. ఆ తరువాత భద్రాచలం మండలం గొందిరాజుపేట గొమ్ముకోయగూడెం, దుమ్ముగూడెం మండలం ధర్మారంలో పనిచేశారు. కాగా .. గత కొన్నేండ్లుగా భద్రాచలం పట్టణం ఏఎంసీ కాలనీ ఎంపీపీఎస్‌లో ఎస్‌జీటీ టీచర్‌గా పనిచేస్తున్నారు.



**-అనేక అవార్డులు సురేష్ సొంతం**

సురేష్‌బాబు తండ్రి తోటమళ్ళ వెంకటి



ప్రధానోపాధ్యాయుడిగా పనిచేశారు. వీరి రెండవ కుమారుడే సురేష్‌బాబు. తండ్రిబాటలో నడిచి ప్రభుత్వ ఉద్యోగాన్ని పొందారు. టీచర్‌గా సమాజానికి అనేక సేవలు అందించడంతో అవార్డులు అదే స్థాయిలో ఆయనకు సొంతం అయ్యాయి. 2001 నుంచి 5 వరకు డిస్ట్రిక్ట్ రిసోర్స్ పర్సన్ (డీఆర్‌పీ), 2008 నుంచి 9 వరకు మండల మండల లిటరసీ ఆర్గనైజర్ (ఎంఎల్‌వో)గా పనిచేశారు. అదే సమయంలో ఆనాటి సబ్‌కలెక్టర్ కాటంనేని భాస్కర్ ఇతని పనితీరును గుర్తించి ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఏడు పంచాయతీలకు మండల హౌసింగ్ ఆఫీసర్‌గా బాధ్యతలను అప్పగించారు. ఆనాటి భద్రాచలం ఐటిడీఏ పీవో బుద్ద ప్రకాష్‌జ్యోతి సురేష్ సేవలను గుర్తించి ఉత్తమ ఎంహెచ్‌వోగా అవార్డు ఇచ్చి సత్కరించారు. ధర్మారంలో టీచర్‌గా పనిచేస్తున్న సమయంలో ఆనాటి కలెక్టర్ ఇలంబర్తి, నాటి కొత్తగూడెం ఎమ్మెల్యే జలగం వెంకట్రావు చేతులమీదుగా జిల్లా స్థాయి ఉత్తమ అవార్డును పొందారు. అదే ఏడాది ఓ ప్రైవేటు ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో జాతీయ స్థాయి అవార్డు ఇచ్చి సురేష్‌ను సత్కరించడం జరిగింది. భద్రాచలం సబ్‌జైలులో విద్యాదాన యోజన పథకం కింద ఖైదీలలో మార్పు అంశంపై రెండు సంవత్సరాల పాటు సబ్‌జైలు కౌన్సిలర్‌గా ఆనాటి జైలర్ కూన ఆనందరావు సమక్షంలో పనిచేసి జైలుకు చక్కని పేరు రావడంతో తన వంతు పాత్రను పోషించారు. శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో అనేక సత్కారాలను అందుకున్నారు. ఆస్కార్ అవార్డు గ్రహీత,సినీ గేయ రచయిత చంద్రబోస్ సురేష్‌కు మిత్రుడు కావడం విశేషం. సినీ పాటల రచయిత చంద్రబోస్ అభిమాన సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా కొనసాగుతూ భద్రాచలంలో ఆయన పేరు మీదుగా శ్రీరామనవమి, ముక్కోటి ఉత్సవాల సందర్భాల్లో భక్తులకు తగు సేవలు అందిస్తున్నారు. కవిగా కూడా అనేక రచనలు సురేష్ వెలుగులోకి తీసుకురావడం జరిగింది. అంతేకాకుండా అనేక పాటలు కూడా రచించడం జరిగింది. చిన్న తనం నుంచే కళలపై ప్రావీణ్యం ఉన్న సురేష్‌బాబు తండ్రితో పాటు బుర్రకథ తదితర సాంస్కృతిక కళా ప్రదర్శనలు ఇవ్వడం జరిగింది. వెంకటాపురం మండలం ఆలుబాక గ్రామంలో ఆనాడు అక్కడ టీచర్‌గా పనిచేసిన తోట మళ్ళ వెంకటి మాస్టర్, సత్యవతి దంపతుల రెండవ కుమారుడే సురేష్‌బాబు. ఓ వైపు టీచర్‌గా పనిచేస్తూ సామాజిక సేవా కార్యక్రమాల్లో సైతం సురేష్ చురుగ్గా పాల్గొన్నారు. జిల్లా, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో దాదాపు 100 పైగానే అనేక అవార్డులు సురేష్‌కు సొంతం కావడం విశేషం.



ఖమ్మం, కార్పొరేషన్, రఘునాథపాలెం, కల్లూరు, ఖమ్మం రూరల్

# డివిజన్‌లో సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

## అధికారులతో అసిస్టెంట్ కమిషనర్ సమీక్ష



కార్పొరేషన్, జూన్ 22, ప్రభాతవార్త: నగరంలో కలెక్టర్ ఆదేశానుసారం అసిస్టెంట్ కమీషనర్ సంపత్‌కుమార్ శనివారం స్పెషల్ ఆఫీసర్, ఎస్ఐలు, జవాన్లతో శనివారం మీటింగ్ ఏర్పాటు చేశారు. కాలువల పూడికతీత పనులు నత్తనడకన నడుస్తున్నందున వాటిని వేగవంతం చేయాలని సంబంధిత స్పెషల్ ఆఫీసర్లకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ప్రతి స్పెషల్ ఆఫీసర్, ఎస్సైలు అందరూ ప్రతి రోజు తమ డివిజన్‌లో కాలువలు తీస్తున్నారా లేదా అనేది పర్యవేక్షించాలని అన్నారు. ప్రతిరోజు ఎస్ఐలందరూ వారికి సంబంధించిన డివిజన్‌లో ఎక్కడెక్కడా కాలువ తీశారు అనేది కూడా నోట్ చేసుకున్న బుక్‌ను ప్రతిరోజు పరిశీలించాలని చెప్పారు. అంతే ప్రతిరోజు ఎస్ఐలందరూ వారికి సంబంధించిన డివిజన్‌లో ఎక్కడెక్కడ కాలువలు తీశారు, ఎంత మేరకు తీశారు అనేది పరిశీలించాలని ఎక్కడైనా కాలువలు పూడిపోయి నీళ్లుపోయకుండా ఎక్కడైనా కనిపించిందో అక్కడ వర్కర్స్‌ని పెట్టి త్వరగా శుభ్రం అయ్యేలా చర్యలు చేపట్టాలని చెప్పడం జరిగింది. ఎవరికైనా ఎక్కడైనా జెసిపి అవసరం ఉన్నచో తమ దృష్టికి తీసుకురావాలని అసిస్టెంట్ కమీషనర్ ఎస్ఐలకు చెప్పడం జరిగింది. ఎస్ఐలందరూ డివిజన్ మీద పనిచేస్తున్నటు వంటి వర్కర్ల అటెండెన్స్ ప్రతిరోజు పరిశీలించాలని ఎవరెవరూ రావడం లేదు అనేది చూసి అటెండెన్స్ వేయాలని సంబంధిత జవాన్లు ఎవరైనా సరిగా అటెండెన్స్ తీసుకోకపోతే వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని అదే విధంగా సంబంధిత ఎస్సై కూడా ప్రతి రోజు అటెండెన్స్ మానిటరింగ్ సరిగా చేయకపోతే వారిపైన కూడా చర్యలు చేపడతాయన్నారు. మాంసం సీజన్ వల్ల వర్షాలు పడుతున్నందున రోడ్లపైన పెట్టినటువంటి కొబ్బరిబొండాలు పండ్లు, బండ్ల వారి దగ్గర చెత్త కాలువలో వేయకుండా చూడాలని షాపులు వాళ్ల ఎవరైనా చెత్తని కాలువల్లో వేసినచో వారిపై చర్యలు తీసుకోవాలని చెప్పడం జరిగింది.

# నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రభాతవార్త ఖమ్మం, జూన్ 22: విద్యుత్ ఉపకేంద్రాల్లో మరమ్మత్తులు దృష్టిలో పెట్టుకొని ఆదివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఖమ్మం నగర పరిధిలోని టౌన్3 ఏఏఈ బి.తావురియా తెలిపారు. సహకార నగర్ 11కెవి, ఏరియాలో ట్రీ కటింగ్ ప్రోగ్రాం 33/11 కేవి ప్రభుత్వ హాస్పిటల్ సబ్‌స్టేషన్ ఉదయం 9 నుండి 11గంటల వరకు అంతరాయం కలుగుతుందని పేర్కొన్నారు. చెట్లు నరికే కార్యక్రమంలో భాగంగా సహకార నగర్, విడిఓస్ కాలనీ, గట్టయ్య సెంటర్, కృషి భవన్‌రోడ్డు, మున్సిపల్ ఆఫీస్‌రోడ్డు, టిఆర్ఎస్ పార్టీ ఆఫీసు రోడ్డు, బోడెపూడి స్థూపం ఏరియాలో విద్యుత్ సరఫరా ఉండదని వివరించారు. వినియోగదారులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.




# రుణమాఫీతో రైతులకు మేలు

## -కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పొదెం వీరయ్య

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త : రుణమాఫీతో రైతులకు ఎంతో మేలు జరుగుతుందని ఏఐసీసీ మెంబర్, టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షుడు ,భద్రాద్రికొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, భద్రాచలం మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య అన్నారు. భద్రాచలంలో శనివారం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిని క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. వరంగల్ రైతు డిక్లరేషన్‌లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం రైతులకు ఒకే దఫాలో రూ.2లక్షల రుణమాఫీ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలో జరిగిన మంత్రివర్గ సమావేశంలో నిర్ణయించిందని అన్నారు. 2018 నుంచి 2023 మధ్య ఐదేళ్ల కాలంలో రైతులు తీసుకున్న రుణాలను మాఫీ చేయాలని రాష్ట్ర మంత్రివర్గం తీర్మానించిందని అన్నారు. రైతులకు ఇచ్చిన మాట కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకుందన్నారు. రూ.2లక్షల వరకు వ్యవసాయ రుణాల మాఫీకు మంత్రివర్గం ఆమోదం వేసిందని పేర్కొన్నారు. డిశంబర్ 12,2018 నుంచి డిశంబర్ 9,2023లోపు తీసుకున్న రుణాలను ఇది వర్తిస్తుందని అన్నారు. 48 లక్షల మంది రైతులకు రూ.31వేలకోట్లు రుణమాఫీకి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం ప్రశంసనీయమన్నారు. ఆగష్టు 15, 2024లోపు రుణమాఫీ పూర్తి చేసేందుకు కసరత్తు జరుగుతోందని వ్యాఖ్యానించారు. అదేవిధంగా రైతు వరి నారు పోయేకముందే మే నెలలో సన్నాళ్లకు రూ.500ల బోనస్ ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వం కాబట్టే రైతు నారు వేయక ముందే ముందస్తుగా బోనస్ ప్రకటించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పరిమి శ్రీనివాసరావు, నాయకులు తమ్మళ్ళ వెంకటేశ్వర్లు, దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వీరమాచినేని వినీల్, తాళ్ళూరి చిట్టిబాబు, శేషు, తోటమళ్ల సుధాకర్, కొలపుడి వరుణ్, కుంచాల రమేష్, శీలం రామ్మోహన్‌రెడ్డి, కారుమంచి సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి, యువజన సంఘాల నాయకుల అరెస్ట్‌ను ఖండిస్తున్నాం




## పిడిఎస్‌యు -పివైఎల్ జిల్లా నాయకులు

ఖమ్మం విద్యావిభాగం, జూన్ 22, ప్రభాతవార్త: నీట్ పరీక్ష రాసిన విద్యార్థుల పక్షాన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడాలని, ప్రధాన మంత్రిచే నీట్ పరీక్ష రాసిన విద్యార్థుల పక్షాన మాట్లాడించాలని కోరుతూ శాంతియుతంగా హైద్రాబాద్‌లో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఇంటి ముందు నిరసన వ్యక్తం చేశారు. దీంతో విద్యార్థి యువజన సంఘాల నాయకులను అరెస్ట్ చేశారు. అదే విధంగా నిజామాబాద్ జిల్లా బిజెపి ఎంపీ ధర్మపురి అరవింద్ ఇంటి ముందు నిరసన వ్యక్తం చేసిన విద్యార్థి సంఘాల నాయకులపై లాఠీచార్జి అమానుషం, నీట్ విద్యార్థుల తరుపున గొంతు విప్పుతున్న నేతల అక్రమ అరెస్టులను ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్, ప్రగతిశీల యువజన సంఘం జిల్లా అధ్యక్షులు ప్రేమ్‌సింగ్‌లు తీవ్రంగా ఖండిస్తూ కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి బొమ్మను న్యూబస్టాండ్ నందు దగ్ధం చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్ ప్రగతిశీల యువజన సంఘం జిల్లా అధ్యక్షులు ప్రేమ్‌సింగ్ మాట్లాడుతూ నీట్ పరీక్ష పేపర్ లీకేజి వల్ల దేశంలో 24లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. నీట్ నెట్ వంటి ప్రతిష్టాత్మకమైన ప్రవేశ పరీక్షల పేపర్ లీకేజీల ఉదాంతం రోజురోజుకు పెద్దదవుతున్నా ప్రధాన మంత్రి మోడీ స్పందించకపోవడం పట్ల ఆంతర్యం ఏమిటోనని వారు ఆవేదన వ్యక్తం చేశారు. నీట్ పేపర్ లీకేజీ కేసులో ఇప్పటి వరకు బీహార్ పోలీసులు 14 మందిని అరెస్ట్ చేశారు. నీట్ పరీక్ష పత్రం లీకేజి బాధ్యులను కఠినంగా శిక్షించాలని, తక్షణమే సుప్రీంకోర్టు న్యాయమూర్తిచే విచారణ జరపాలన్నారు.

అదే విధంగా ప్రధానమంత్రి స్పందించి ఎన్‌టిఏను రద్దు చేయాలన్నారు. హైద్రాబాద్‌లో అక్రమంగా అరెస్ట్ చేసిన ఎమ్మెల్సీ బాల్మూరి వెంకట్, పిడిఎస్‌యు జాతీయ యూనివర్సిటీ కో ఆర్డినేటర్ ఎస్.నాగేశ్వరరావు, పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షుడు పెద్దింటి రామకృష్ణ, పిడిఎస్‌యు రాష్ట్ర నాయకులు ఎన్ సుమంత్, తిరుపతి, నాయకులు రుక్మాత్ పాషా, శ్రీహరి, కోటి, ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు రజనీకాంత్, పివైఎల్ రాష్ట్ర కార్యదర్శి కె.ఎస్.ప్రదీప్, పివైఎల్ రాష్ట్ర నాయకులు కృష్ణ, డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, కార్యదర్శి వెంకటేష్, ఎఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ధర్మేంద్ర, నిజామాబాద్ పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు నరేందర్, జిల్లా కార్యదర్శి కర్క గణేష్, ఉపాధ్యక్షులు అనిల్, మహిపాల్, ఇతర విద్యార్థి సంఘాల నాయకులను తక్షణమే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో పివైఎల్ రాష్ట్ర నాయకులు సురేష్, పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ నాయకులు రవీందర్, శ్రీకాంత్, ధరణి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ,ఎస్టీ, బీసీ మైనారిటీ వసతి గృహాల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

## జిల్లా అడిషనల్ కలెక్టర్ మధుసూదన్ నాయక్‌కు వినతి అందజేసిన పిడిఎస్‌యు నేతలు



ఖమ్మం విద్యావిభాగం, జూన్ 22, ప్రభాతవార్త: జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి వసతి గృహాల సమస్యను పరిష్కరించి విద్యార్థుల ప్రాణాలను కాపాడాలని శిథిలావస్థలో ఉన్నటువంటి భవనాలకు మరమ్మత్తులు చేసి నూతన భవనాలను ఏర్పాటు చేయాలని పిడిఎస్‌యు ఆధ్వర్యంలో అడిషనల్ కలెక్టర్ మధుసూదన్ నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పిడిఎస్‌యు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆరు క్రాంతి జి.మస్తాన్ మాట్లాడుతూ స్థానిక ఎన్ఎస్‌పి క్యాంపులో ఉన్న ఎస్సీ బాలుర హాస్టల్లో చుట్టూ ప్రహరీ గోడ లేక విద్యార్థులు తప్పిపోతున్నారని అనేక మార్లు చెప్పినప్పటికి నిర్లక్ష్యం వ్యవహరిస్తూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు, సరైన భోజనం విద్యార్థులకు అందించాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వం సరైన ఫండ్స్ విడుదల చేయకుండా పక్షపాతంగా వ్యవహరిస్తున్నారని తక్షణమే యంత్రాంగం స్పందించి విద్యార్థుల ప్రాణాలను కాపాడాలని నూతన బిల్డింగ్‌ను ఏర్పాటు చేసి నాణ్యమైన విద్యను అందించాలని జిల్లా కలెక్టర్ ముగ్గురు మంత్రులు ఉన్న విద్యార్థులు బ్రతుకులు మాత్రం మారడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే స్థానిక మంత్రి స్పందించి జిల్లా కలెక్టర్ విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని యెడల పిడిఎస్‌యు ఆధ్వర్యంలో అనేక పోరాటాలు చేపడతామని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు జిల్లా నాయకులు భాను మణికంఠ, రామకృష్ణ, సందీప్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.




# పదోన్నతులు దక్కని పండితులకు న్యాయం చేయాలి

**- టీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు**

**భూక్యా శంకర్‌నాయక్**

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 22 :*

పండిట్, పీఈటీ అప్‌గ్రేడేషన్ పోస్టులలో పండిత ఉపాధ్యాయులకు పదోన్నతులు దక్కలేదని పదోన్నతులు దక్కని పండితులకు వెంటనే న్యాయం చేయాలని టీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు భూక్యా శంకర్‌నాయక్ అన్నారు. ఆయన శనివారం మణుగూరులో విలేకరులతో మాట్లాడారు. విద్యాశాఖ అధికారులు రోస్టర్ విధానాన్ని తెరపైకి తెచ్చి కొన్ని పోస్టులు బ్లాక్ చేయడం జరిగిందన్నారు. తద్వారా ఎంతోమంది పండితులు తమ ప్రమోషన్‌ను కోల్పోవాల్సిన ప్రమాదం ఏర్పడిందన్నారు. అర్హత ఉండి కూడా ప్రమోషన్ రాకపోవడంతో జిల్లాలో హిందీ, తెలుగు పండిట్ ఉపాధ్యాయులు తాము పనిచేసే పోస్టులు అప్‌గ్రేడ్ అయినప్పటికీ ప్రమోషన్లు రాకపోవడంతో నిరాశ నిస్పృహలతో కుంగిపోతున్నారన్నారు. తొలుత అప్‌గ్రేడ్ అయినటువంటి పోస్టులన్నీ పండిట్, పీఈటీలతోనే నింపుతామని ప్రకటించిన



విద్యాశాఖ ఇప్పుడు కొత్తగా రోస్టర్ విధానాన్ని తెరపైకి తెచ్చి కొన్ని పోస్టులను బ్లాక్ చేయడం సరైన పద్ధతికాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంలో జోక్యంచేసుకొని అర్హతగల పండితులకు వెంటనే ప్రమోషన్లు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పండిట్‌లకు న్యాయం జరిగేవరకు టీజీ టీటీఎఫ్ అండగా ఉంటుందన్నారు. అవసరమైతే డీఎస్ఈ హైదరాబాద్ ముట్టడికైనా సిద్ధమని ఆయన తెలిపారు.

## సింగరేణి జీఎంకు ఘనసన్మానం

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 22 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్ ఇటీవల యూరప్ దేశాల అధికారిక పర్యటనను విజయవంతంగా ముగించుకొని విచ్చేసిన సందర్భంగా శనివారం ఏరియా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో బ్రాంచి నాయకులు ఆయనను ఘనంగా సన్మానించారు. తొలుత పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వై.రాంగోపాల్, మేకల ఈశ్వరరావు, పుల్లారావు, ఆవుల నాగరాజు, సురేందర్, అబ్దుల్ సుబానీ, రాజశేఖర్, శివ, ఇమాముద్దీన్, కృష్ణ, రవిశంకర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్త రుణాలు రైతులకు వెంటనే ఇవ్వాలి

**- రైతుభరోసా ప్రవేశపెట్టాలి**

**- సీపీఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య**

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 22 :*




రాష్ట్రప్రభుత్వం వెంటనే రుణమాఫీ చేసి రైతులకు కొత్తరుణాలు ఇవ్వాలని సీపీఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య అన్నారు. ఆయన శనివారం స్థానిక సీపీఎం కార్యాలయంలో జరిగిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. వర్షాలు కురుస్తున్నందున రైతులు వ్యవసాయ పనుల్లో నిమగ్నమై ఉన్నారని, రైతుభరోసా పథకాన్ని వెంటనే ప్రవేశపెట్టి రైతులకు సహాయం అందజేయాలన్నారు. ఇప్పటికే ఆరు నెలల కాలం పూర్తైందని, ఆరు గ్యారెంటీలను తక్షణమే అమలుచేయాలన్నారు. ఇచ్చినమాట ప్రకారం రాష్ట్రప్రభుత్వం మహిళలకు రూ.2500లు బ్యాంక్ ఖాతాల్లో జమచేయాలన్నారు. సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, అవసరమైన మందులను ఆస్పత్రుల్లో అందుబాటులో ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి కొడిశాల రాములు, నెల్లూరు నాగేశ్వరరావు, దామల్ల లెనిన్‌బాబు, సత్రపల్లి సాంబశివరావు, సుధాకర్, నర్సింహారావు, ఈశ్వరరావు, పద్మ, రాజు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి మృతి

*కరకగూడెం,ప్రభాతవార్త:*

కరకగూడె మండలం మొగిలితోగులో పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన అరెం అశోక్‌బాబు(36) కుటుంబ కలహాల కారణంగా శుక్రవారం మద్యం మత్తులో పురుగుల మందుతాగాడు కుటుంబ సభ్యులు హుటాహుటిన 108 వాహనంలో భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించారు అక్కడ చికిత్స పొందుతూ శనివారం మృతిచెందగా భార్య అరెం పద్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ ఎ రాజేందర్ తెలిపారు.

## రుణమాఫీ ప్రకటనపట్ల హర్షం

**- సీఎం చిత్రపటానికి పాలాభిషేకం**

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 22 :*



రాష్ట్రముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి రూ.2లక్షలు రైతురుణమాఫీ ప్రకటన చేయడంతో హర్షం వ్యక్తం చేస్తూ మణుగూరు మండల కాంగ్రెస్‌పార్టీ నాయకులు ఆనందంతో టపాసులు కాల్చి, స్వీట్లు పంచుకున్నారు. అనంతరం సీఎం చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం మణుగూరు మండల పార్టీ అధ్యక్షులు పీరినాకి నవీన్ మాట్లాడుతూ.. కాంగ్రెస్‌పార్టీ ఇచ్చిన మాటప్రకారం రైతులకు ఏకకాలంలో రూ.2లక్షల రుణమాఫీ చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి క్యాబినెట్ సమావేశంలో నిర్ణయించారన్నారు. రుణమాఫీతో రైతులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. అదేవిధంగా సన్నాలకు రూ.500ల బోనస్ ప్రకటించడంతో రాష్ట్రంలోని రైతులందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో శివసైదులు, గుడిపూడి కోటేశ్వరరావు, కూరపాటి సౌజన్య, దొబ్బల వెంకటప్పయ్య, పుచ్చకాయల శంకర్, సాంబశివరావు, సత్యనారాయణ, గాండ్ల సురేష్, సామా శ్రీనివాసరెడ్డి, కురం రవి, పాతూరి వెంకన్న, మానస, సుజాత, స్వరూప, వరలక్ష్మి, కృష్ణ, నాగేశ్వరరావు, జీవీ, ఏఎం.చారి, రాములు తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**కాంగ్రెస్ మండలాధ్యక్షులు గొడిశాల రామనాధం**

*పినపాక, జూన్ 22, ప్రభాతవార్త*



రాష్ట్రంలోని రైతుల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని, రైతులకు ప్రభుత్వం నుంచి అన్ని రకాల సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని కాంగ్రెస్ మండలాధ్యక్షులు గొడిశాల రామనాధం అన్నారు. ఇ.బయ్యారం క్రాస్ రోడ్డులో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకులు రాహుల్ గాంధీ వరంగల్‌లో ప్రకటించిన రైతు డిక్లరేషన్ ప్రకారం రైతు రుణమాఫీకి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారన్నారు. రైతులందరికీ ఒకే దఫా రెండు లక్షల రుణమాఫీకి మంత్రి మండలి ఆమోదం తెలపడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా ఇచ్చిన హామీల్లో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500లకే గ్యాస్, రైతు రుణమాఫీ, 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్ వంటి ప్రజాకర్షణ పథకాలతో ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం మిగిలిన రాష్ట్రాల దృష్టిని ఆకర్షించిందన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణను బంగారు మయం చేసేందుకు కాంగ్రెస్ సుదీర్ఘ ప్రణాళికలు రచిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పినపాక మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కొంబత్తిని శ్రీనివాసరావు, మైనార్టీ సెల్ పినపాక నియోజకవర్గం అధ్యక్షులు బషీరుద్దీన్, సీనియర్ నాయకులు ఉడుముల లక్ష్మిరెడ్డి, గట్ల శ్రీనివాసరెడ్డి, పొనగంటి మల్లయ్య, ముక్కు వెంకటేశ్వరరెడ్డి. కూనరపు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఏం కొనాలి..! ఏం తినాలి..!

**కూరగాయల ధరలు బెంబేలెత్తిస్తున్నాయి.**

**గ్రామీణ ప్రాంతాల్లో పడిపోయిన కూరగాయల ఉత్పత్తి**

*కరకగూడెం,ప్రభాతవార్త:*



సామాన్యుని జీవన విధానం పైన ప్రభావం చూపిస్తున్న పెరిగిన కూరగాయల ధరలతో జనం ఏం కొనేటట్లు లేదు.. ఏం తినేటట్లు లేదు అన్న పరిస్థితి నెలకొంది. అదేబాటలో నిత్యావసర వస్తువుల ధరలు భగ్గుమంటున్నాయి. కూరగాయల ధరలు ఆకాశాన్నంటటంతో పేద మధ్యతరగతి ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు.వంటింటిలో ఎలాంటి వంటకం చేయాలన్నా టమాట,పచ్చి మిర్చి తప్పని సరిగా వాడాలి.రోజువారీ వాడకంలో కీలకమైన వీటిలో మిర్చి,ధర గాటెక్కిస్తుంది.ఏకంగా సెంచరీ దాటేసింది.పక్షం రోజుల క్రిందట కిలో రూ.40కు లభించిన టమాట ధర ప్రస్తుతం 80కి చేరింది,దొండ,బెండ,బీర,కాకరకాయ,ధరలు భారీగనే పెరిగాయి.వంకాయకూడా టమాటతో పోటీ పడి రూ.70కి కిలో పలుకు తుంది.ఇక క్యారట్,బీట్‌రూట్,బీన్స్,చిక్కుడుకాయ,ములక్కాయల ధరలు వందకు చేరువయ్యాయి.వంటింటి ఖర్చు విపరీతంగా పెరగడంతో అల్పాదాయ వర్గాల వారు కూరగయలు,నిత్యావసర వస్తువులు కొనలేం తినలేమని అందోళన వ్యక్తం చేస్తున్నారు.పక్షం రోజుల వ్యవధిలో ధరలు పెరిగి వినియోగదారులు తల్లడిల్లి పోతున్నారు.ఈ పరిస్థితుల్లో మరీ ముఖ్యంగా రెక్కాడితే కానీ డొక్కాడని దినసరి కూలీల్లో కొనగోలు శక్తి పడిపోతోంది ధరలు తగ్గు ముఖం పట్టే వరకు పచ్చడితోనే రోజులుల వెల్లదీసే ప్రతికూల పరిస్థితులు ఏర్పడుతున్నాయి ధరలు నియంత్రించాలని వారు కోరుతున్నారు..మార్చి,ఏప్రిల్ మాసాల్లో ఆకాల వర్షాలు,వడగళ్ళు,ఈదురుగాలులు కూరగాయల పంటలను తొలి దశలో దెబ్బతీశాయి తదుపరి ఉష్ణోగ్రతలు వారాల తరబడి నమోదు కావటం గాలిలో తేమ శాతం పడిపోయి ఇప్పటికీ ఎండలు కొనసాగటం,వేడిగాలులు,ఉక్కపోత తధితర కారణాలతో పంటలు ఎదగక చీడపీడల బెడద అత్యంత తీవ్రం కావటం వర్షాలు ఆలస్యంగా పడటం, స్థానికంగా రైతులు సాగు చేసిన కూరగాయల పంటలు దెబ్బతినటం ఎన్ని రకాల మందులు పిచికారీ చేసినా పంట చేతికందక పోవటం,దీంతో స్థానికంగా కూరగాయల దిగుబడి లేక ఇతర జిల్లాలు.పొరుగు రాష్ట్రాల నుంచి కూరగాయలను కొనుగోలుచేస్తున్నందుకు ధరలు అమాంతం పెరిగాయని వ్యాపారులు చెబుతున్నారు..

కూరగాయల..ధరలు

1. బీర రూ.120
2. కాకర రూ.90
3. బీట్‌రూట్ రూ.90
4. మిర్చి రూ.100
5. టమాట రూ.80
6. వంకాయ రూ.80
7.గోరుచిక్కుడు రూ.80
8. చిక్కుడు రూ.100
9. దొండ రూ. 80
10.అల్లం రూ.200
11. ఆలు గడ్డ రూ 70
12. కొత్తిమీర రూ.140
13. క్యాప్సికం రూ.80
14. ఉల్లి రూ.40
15.పాలకూర రూ.70
16.బెండ రూ.80
17 సొరకాయ రూ.30

## మంగలిగుంపులో వైద్య శిబిరం




*చంద్రుగొండ, జూన్ 22 - ప్రభాతవార్త:*
మండలంలోని మద్దుకూరు సమీపం అటవీ ప్రాంతం మంగలిగుంపులో వలస గిరిజనులకు శనివారం ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. జ్వరాలతో బాధపడుతున్న వారికి రక్త నమూనాలు సేకరించారు. చిన్నారులకు అవసరమైన టీకాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎర్రగుంట పీహెచ్‌సీఈ వైద్యురాలు ప్రియాంక మాట్లాడుతూ... పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. నిల్వ ఉన్న నీటిని ఆహారం తీసుకోవద్దన్నారు. డాక్టర్ ప్రియాంకతో పాటు వైద్య సిబ్బంది ఎస్తేరు రాణి, కృష్ణయ్య, సుశీల, రాందాస్, ఆశాలు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయురాలు బదిలీ కన్నీటి పర్యతమైన విద్యార్థులు



*చంద్రుగొండ, జూన్ 22 - ప్రభాతవార్త:*
బదిలీ అయిన ఉపాధ్యాయురాలిటీ కన్నీటితో విద్యార్థులు వీడ్కోలు పలికిన అరుదైన ఘట్టం మండల కేంద్రమైన చంద్రుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం జరిగింది. వివరాలిలా ఉన్నాయి.. చంద్రుగొండలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టీచర్‌గా పనిచేస్తున్న బి.కరుణ పదేళ్లుగా తెలుగు పండిట్‌గా ఉంటూ ఉద్యోగోన్నతిపై బూర్గంపాడు మండలానికి బదిలీ అయింది. ఈ క్రమంలో ఆమెకు వీడ్కోలు ఏర్పాటు చేయగా ఉపాధ్యాయులు భావోద్వేగానికి గురయ్యారు. విద్యార్థులు కన్నీటి పర్యంతమయ్యారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం వాజీద్, ఉపాధ్యాయులు వీడ్కోలు పలికారు.

## ఏఐటీయూసీ రెండో జిల్లా మహాసభలను జయప్రదం చేయండి



*జూలూరుపాడు, జూన్ 22 - ప్రభాతవార్త:*
సారపాకలో ఆదివారం జరిగే ఏఐటీయూసీ రెండో జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా కార్యదర్శి పోగుల కోటేశ్వరరావు అన్నారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని, ఈ మహాసభలో కార్మికవర్గం పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. జూలూరుపాడు మండలంలో విస్తృతంగా ప్రచాంర చేశారు. మహాసభల వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఒంటి మల్లేష్, గుడిమెట్ల సీతయ్య, నరసింహారావు, బట్టు నరసింహారావు, మహేష్, గవాస్కర్ పాల్గొన్నారు.

## వ్యక్తి మృతి

*పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.*
గోదావరిఖనిలోని రాజేష్ థియేటర్ వద్ద గల షెడ్డులో గత 15 రోజుల నుంచి నివాసముంటూ ఓ వ్యక్తి మరణించాడు. మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రి మార్చూరికి తరలించినట్లు వన్‌టౌన్ సిఐ ఇంద్రసేనా రెడ్డి తెలిపారు. వ్యక్తికి సంబంధించిన వారు ఎవరైనా ఉంటే ప్రభుత్వ ఆసుపత్రి లేదా స్టేషన్‌ల సంప్రదించాలని కోరారు.

## నూతన కలెక్టర్‌ను కలిసిన టీవీపీఎస్ నాయకులు



*కొత్తగూడెం, జూన్ 22 - ప్రభాతవార్త:*
సమాజ హితమే టీవీపీఎస్ అభిమతం అని టీవీపీఎస్ వ్యవవస్థాపక అధ్యక్షుడు గుండపనేని సతీష్ అన్నారు. నూతనంగా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన జితేష్ వి పాటిల్‌ను టీవీపీఎస్ ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛాన్ని అందించారు. 2014లో టీవీపీఎస్‌ను స్థాపించడం జరిగిందని, అప్పటి నుంచి ఎన్నో సమాజహిత కార్యక్రమాలు చేస్తున్నామని అన్నారు. దివ్యాంగుల సమస్యలు పరిష్కరించడంతో పాటు సమాజ హితమే తమ అభిమతంగా ముందుకు సాగుతున్నామని, కరోనా సమయంలో తమవంతు పాత్ర పోషించామని అన్నారు. ఓటరు చైతన్య పర్చడం, హరితహారంతో పాటు విద్యార్థులకు అవసరమైన నోట్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు అందజేయడం తదితర కార్యక్రరమాలు చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కాటి నాగేశ్వరరావు, శైలజ, కళాబాబురెడ్డి, రమేష్, చాంద్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

## బొగ్గుగనులు వేలంకు వ్యతిరేకంగా, కేంద ప్రభుత్వ విధానాలకు నిరసనగా...




*రుద్రంపూర్, జూన్ 22 - ప్రభాతవార్త:*
బొగ్గుగనులు వేలంకు వ్యతిరేకంగా, కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు సత్తుపల్లిలోని స్థానిక జేవీఆర్‌ఓసీ గనిలో ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ అధ్యక్షతన జాతీయ సంపద అయిన బొగ్గు గనుల వేలం వేసే కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ఐఎన్‌టీయూసీ జనరల్ సెక్రటరీ త్యాగరాజన్, ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్‌లు తీవ్రంగా ఖండించారు. కేంద్రం అవలంభిస్తున్న కారఇ్మక వ్యతిరేక విధానాలను ఎప్పటికీ ఐఎన్‌టీయూసీ సహించదని అన్నారు. అవసరమైతే సమ్మెకైనా వెనుకాడబోమని, రాష్ట్రంలో ఉన్న బొగ్గు గనులను కేవలం సింగరేనికి మాత్రమే అప్పగించాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎర్ర భట్టివిక్రమార్క, తీగల క్రాంతికుమార్, నాగప్రకాష్, పిట్ సెక్రటరీలు రామారావు, బాలాజీ, నగేష్, చెన్నకేశవరావు, కాసర్ల సమ్మయ్య, కోటి, రెడ్డి, సురేష్, అశోక్, రవిశంకర్, రాయలింగు పాల్గొన్నారు.

## సహకార సంఘం అధ్యక్షుడిగా చీమలపాటి బిక్షం



*జూలూరుపాడు, జూన్ 22 - ప్రభాతవార్త:*
జూలూరుపాడు సహకార సంఘం చైర్మన్‌గా చీమలపాటి బిక్షం శనివారం బాధ్యతలు స్వీకరించారు. హైకోర్టు ఉత్తర్వుల మేరకు ప్రస్తుతం చైర్మన్‌గా పనిచేస్తున్నలేళ్ల వెంకటరెడ్డిని తొలగించి వైస్ చైర్మన్‌గా ఉన్న బిక్షంకు బాధ్యతలు అప్పగించారు. కొత్తగూడెం డీసీవో సయ్యద్ కుర్షీత్ ఉత్తర్వులు మేరకు సీఈవో రమణారెడ్డి చైర్మన్‌గా బిక్షంకు బాధ్యతలు అప్పగించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ఎల్లంకి సత్యనారాయణ, కొమ్మినేని పాండురంగారావు, కల్లోజి రజిని, పాపిన్ని వెంకయ్య, తిరువెంగళరాజారెడ్డి, బోయిన రాము, లకావత్ హేమ, భూక్యా జీవహర్‌లాల్, రైతులు ఉడత వెంకటేశ్వర్లు, చారుగుండ్ల జగన్నాథంలు పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## గుడుంబా తయారీదారులపై బైండోవర్ కేసులు నమోదు



*చంద్రుగొండ, జూన్ 22 - ప్రభాతవార్త:*
ప్రభుత్వం నిషేదించిన గుడుంబా తయారు చేస్తూ ఆబ్కారీ అధికారులకు పట్టుబడిన పలువురిపై రెవెన్యూ కార్యాలయంలో బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు ఆబ్కారీ ఎస్సై రమేష్ తెలిపారు. శనివారం చంద్రుగొండ రెవెన్యూ కార్యాలయంలో ఆబ్కారీ అధికారులు ప్రవేశపెట్టిన ముగ్గురు వ్యక్తులపై తహసీల్దార్ కం మెజిస్ట్రేట్ సంధ్యారాణి బైండోవర్ కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై రమేష్ మాట్లాడుతూ.. ఇటీవల మండల పరిధిలోని సుంకరబంజర, టేకుల బంజర గ్రామాలకు చెందిన ముగ్గురు వ్యక్తులు నిషేదిత గుడుంబా తయారీకి సంబంధించిన బెల్లం, పటిక నిల్వ చేయడంతో స్వాధీనం చేసుకోవడం జరిగిందని, పట్టుబడిన ముగ్గురిని నేడు మెజిస్రేట్టుట్ ముందు హాజరు పర్చినట్లు చెప్పారు. బైండోవర్ కేసులు నమోదైన వ్యక్తులు సంవత్సరం పాటు తిరిగి మళ్లీ గుడుంబా తయారీకి ప్రయత్నాలు చేస్తే అట్టి వారిపై రూ.లక్ష జరిమానా, జైలు శిక్షతో పాటు శాఖాపరమైన చర్యలు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆబ్కారీ కానిస్టేబుల్ శ్రావణి, కృష్ణవేని ఉన్నారు.

## పినపాక ఎమ్మెల్యేను పరామర్శించిన కొల్లు పద్మ



*లక్ష్మీదేవిపల్లి, జూన్ 22 - ప్రభాతవార్త:*
పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తల్లి పాయం రాములమ్మ ఇటీవల మృతి చెందారు. శనివారం ఆమె దశదిన కర్మలు నిర్వహించారు. శ్రీనగర్‌కాలనీ సీనియర్ ఎంపీటీసీ కొల్లు పద్మ ఆమె చిత్రపటానికి పూల మాల వేశారు. ఎమ్మెల్యే పాయంతో పాటు కుటుంబసభ్యులను పరామర్శించారు. ఆమె వెంట గూడిపుడి కోటేశ్వరరావు, కొల్లు కొండల్‌రావు, వెంకటేశ్వరరావు, డ్రైవర్ శ్రీను పాల్గొన్నారు.

## స్విమ్మింగ్ పూల్‌ను పరిశీలించిన ఏరియా జీఎం

*రుద్రంపూర్, జూన్ 22 - ప్రభాతవార్త:*



ఏరియాలోని గౌతంపూర్‌లో ఉన్న స్విమ్మింగ్ పూల్‌ను ఏరియా జీఎం శాలెం రాజు సందర్శించారు. అక్కడ జరుగుతున్న సివిల్ మరమ్మతు, ఎలక్ట్రికల్ పనులను పరిశీలించారు. పూల్‌ను ఏర్పాటు చేసినా వాకింగ్ ట్రైల్స్, లైటింగ్ సంబంధిత అధికారులతో తనిఖీ చేశారు. పూల్ దగనగర ఉన్న చెట్టు ఆకులు, కాయలు పడకుండా మెస్ ఏర్పాటు చేయాలని, పూల్ లైఫ్ సేవర్‌గా విధులు నిర్వహిస్తున్న అమృత్‌లాల్‌కు స్విమ్మింగ్ పూల్ టైమింగ్స్, స్విమ్మింగ్ కోసం వచ్చే వారి వివరాలు, మెడికల్ టెస్టు చేయించుకున్న వారికి మాత్రమే అనుమతులు ఇవ్వాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్‌వోటు జీఎం కోటిరెడ్డి, డీజీఎం పర్సనల్ శివకేశవరావు, ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ అనీల్, సివిల్ సూపర్‌వైజర్‌లు పాల్గొన్నారు.

## పత్తిలో కలుపు నివారణకు క్షేత్రస్థాయిలో రైతులకు ఏడిఏ అవగాహన



*కామేపల్లి, జూన్ 22 ప్రభాతవార్త:*
కామేపల్లి మండలంలో ఖమ్మం సహాయ వ్యవసాయ సంచాలకులు అజ్మీర శ్రీనివాసరావు శనివారం క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఈ



సందర్భంగా జాస్తిపల్లి గ్రామంలో పత్తి పంటను పరిశీలించి రైతులకు పలు సలహాలు, సూచనలు చేశారు. పత్తిలో కలుపు నివారణపై అవగాహన కల్పించారు. భాస్వరం ఎరువు మొత్తాన్ని దుక్కిలో విత్తిన 15రోజుల్లోపు వేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కామేపల్లి మండల వ్యవసాయధికారి భూక్య తారాదేవి, వ్యవసాయ శాఖ విస్తరణాధికారి బి. జగదీశ్వర్, రైతులు మల్లెంపాటి శ్రీనివాసరావు, ఎం. వెంకటేశ్వర్లు, ఎం. సాయి, దేవేండ్ల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కామేపల్లిలో ఏరువాక పౌర్ణమి





*కామేపల్లి, జూన్ 22 ప్రభాతవార్త:*
కామేపల్లి మండలంలో రైతులు ఏరువాక పౌర్ణమిని సాంప్రదాయబద్దంగా భక్తిశ్రద్దలతో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పుడమి తల్లిని కాడెద్దులను రైతులు దైవంగా పూజించి రైతులు పండుగలా పౌర్ణమి నాడు సంబరంగా నిర్వహించారు. జాస్తిపల్లి గ్రామంలో ఏరువాక పౌర్ణమిని పురస్కరించుకొని మండల వ్యవసాయాధికారి బి. తారాదేవి స్వయంగా హలం పట్టి అరక దున్నారు. ఈ ఏడాది వర్షాలు బాగా కురిసి పంటలు సమృద్ధిగా పండి రైతులు సంతోషంగా ఉండాలని ఆమె ఆకాంక్షించారు. రైతన్నల ఇంట పండుగ వాతావరణం వెల్లి విరియాలని కోరారు. ఏరువాక పౌర్ణమికి రైతులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం హల్లం పట్టి ట్రాక్టర్‌తో అరకదున్ని చేలల్లో దుక్కులు చేశారు. స్వయంగా మండల వ్యవసాయాధికారి బి. తారాదేవి రైతన్న పాత్రను పోషించారు. రైతుల్లో ఉత్సాహాన్ని, ఉత్తేజాన్ని ఖరీఫ్ సాగుతో తొలకరిలో నింపారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ అజ్మీర శ్రీనివాసరావు, ఏఈవో బి. జగదీశ్వర్, రైతులు ఎం. శ్రీనివాసరావు, ఎం. వెంకటేశ్వర్లు, సాయి, దేవేండ్ల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేయడం అభినందనీయం

*కామేపల్లి, జూన్ 22 ప్రభాతవార్త:*



రైతు బాంధవుడు సీఎం రేవంత్‌రెడ్డి అని కామేపల్లి సొసైటీ చైర్మన్ గుజ్జర్లపూడి రాంబాబు శనివారం అన్నారు. రైతులకు రూ. 2లక్షల రుణమాఫీ చేయడం అభినందనీయమన్నారు. ఆగస్టు 15లోగా రైతులకు రుణమాఫీ చేస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాల పట్ల ప్రజలు, రైతులు బ్రహ్మరథం పడుతున్నట్లు తెలిపారు. అభివృద్ధి సంక్షేమం సీఎం రేవంత్‌రెడ్డి లక్ష్యమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కాకముందే నిరుపేదలకు అనేక సంక్షేమ పథకాలు అందించి సీఎం రేవంత్‌రెడ్డి అండగా నిలవడం ప్రశంసనీయమన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల పట్ల పల్లెల్లో ప్రజలు, రైతులు హర్షం వ్యక్తం చేయడం విశేషమన్నారు.

## కిష్టారం ఓసీలో పిట్ మీటింగ్



*రుద్రంపూర్, జూన్ 22 - ప్రభాతవార్త:*
ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆదేశం మేరకు జేవీఎస్‌వోసీ పిట్ కమిటీ నిర్వహించారు. అనంతరం కిష్టారం ఓసీ పీవో నరసింమారావు, మేనేజర్ రామకృష్ణలను కలిసి వినతి పత్రాలు అందించారు. సంస్థలో జియలాజికల్ సర్వే నిర్వహించి బొగ్గు నిక్షేపాలను కనుగొన్న సింగరేణి పరిధిలోని కోల్ బ్లాక్‌లను వేలం ద్వారా ప్రైవేట్ కంపెనీలకు అప్పచెప్పకుండా సింగరేణి యాజమాన్యానికి అప్పజెప్పే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రీజియన్ జనరల్ సెక్రటరీ త్యాగరాజు, ఏరియా ఉపాధ్యక్షుడు ఎండఈ రజాక్, బాలాజీ, రామారావు, నాగేఉశ్వరరావు, బట్టి విక్రమార్క, తీగల క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## పద్మావతిఖనిని సందర్శించిన డీడీఎంఎస్ దిలీప్‌కుమార్

*రుద్రంపూర్, జూన్ 22 - ప్రభాతవార్త:*





ఏరియాలోని పద్మావతి ఖనిలోని మ్యాన్ వైండింగ్ ఇంజన్ పనితీరును హైదరాబాద్ రీజియన్ మెకానికల్ డీడీఎంఎస్ దిలీప్‌కుమార్ తనిఖీ చేశారు. మైన్‌లో నిత్యం గని లోపలికి ఉద్యోగస్తులు వెళ్లడానికి వినియోగించే మ్యాన్ వైంగింగ్ ఇంజన్‌నూ యన తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ దుర్గాప్రసాద్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ వెంకటేశ్వరరావు, గని మేనేజర్ పాలడగు శ్రీనివాస్, గ్రూప్ ఇంజనీర్ ఉపేందర్, పిట్ ఇంజనీర్ శ్రీనివాస్, రక్షణాధికారి ఈశ్వరయ్యలు పాల్గొన్నారు.

## వరకట్న వేధింపులు తాళలేక వివాహిత ఆత్మహత్య



*లక్ష్మీదేవిపల్లి, జూన్ 22 - ప్రభాతవార్త:*
వరకట్నం వేదింపులు తాళలేక వివాహిత పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి... మండలంలోని కారుకొండ గ్రామానికి చెందిన బాలబోయిన మానస (21)కు భరనత, అత్తమామలు వకరట్నం వేదింపులు తాళలేక శుక్రవారం రాత్రి పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది. భర్త సంతోష్, మానసలకు నాలుగేళ్ల క్రితం వివాహం జరిగింది. వీరికి నాలుగు నెలల బాబు ఉన్నాడు. కొన్నాళ్ల నుంచి భర్త, అత్తమామలు వేదించడంతో విసిగిపోయిన మానస పురుగుల మందు సేవించి మృతి చెందింది. లక్ష్మీదేవిపల్లి పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.




## పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చండ్రుగొండ

## సింగరేణిలో ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తున్నాం : టీబీజీకేఎస్



*కొత్తగూడెం, జూన్ 22 - ప్రభాతవార్త:*
సింగరేణిలో ప్రైవేటీకరణను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని టీబీజీకేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణ అన్నారు. యూనియన్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... బీజేపీ పార్టీ, కాంగ్రెస్ ఈరెండు పార్టీల ద్వంద వైఖరిని అవలంభిస్తున్నాయని, దొంగలు దొంగలు కలిసి ఊర్లు పంచుకున్నట్లు సింగరేణిని పంచుకోవడానికి ఎత్తుగడలు వేస్తున్నారని, కేసీఆర్ సీఎంగా ఉన్న సమయంలో ఉద్యమాలు చేసి కోయగూడెం ఓసీ, శ్రావణపల్లి ఓసీ, సత్తుపల్లి ఓసీ, కల్యాణి గనిలను అడ్డుకోవడం జరిగిందని అన్నారు. సత్తుపల్లి ఓసీ3ని అమంత కంపెనీ, కోయగూడె ఓసీని అరబిందో కంపెనీలు దక్కించుకోవడం జరిగిందని, ఆ రోజుల్లో టీబీజీకేఎస్ ఒత్తిడి, రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ ఒత్తిడి వల్ల పనులు మొదలు కాకుండా అడ్డుకున్నామని గుర్తు చేశారు. వెంటనే కేంద్రం టెండర్ ప్రక్రియను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో తుమ్మ, గడప రాజయ్య, కిరణ్, విజయ్‌కుమార్, సత్యనారాయణ, అహర్లోస్ గణేష్, బూర్గుల రవి, తిరుపతి, సూరజ్, వెంకట్‌లు పాల్గొన్నారు.

## వరద ప్రభావంపై ముందస్తు చర్యలు తీసుకోవాలి

### - జెడ్పీ సర్వసభ్య సమావేశంలో జెడ్పీ చైర్మన్ కంచర్ల



*కొత్తగూడెం, జూన్ 22 - ప్రభాతవార్త:*
రానున్న వర్షాలు, వరదలను దృష్టిలో ఉంచుకొని అధికారులు



ముందస్తు చర్యలు తీసుకోవాలని జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు అన్నారు. శనివారం జెడ్పీ కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లాలోని అన్ని మండలాల ఎంపీడీవోలతో ఆయన సమీక్షించారు. గోదావరి వరద ప్రభావంపై, మండల ప్రజా పరిషత్‌లకు 15వ ఆర్థిక సంఘం, రాష్ట్ర ఆర్థిక సంఘం నిధులకు సంబంధించి మంజూరైన నిధుల పనులపై, స్టేట్ ఆడిట్ అభ్యంతరాలు తదితర వాటిపై చర్చించారు. ముంపు మండలాల్లో అందరూ ఎంపీడీవోలు అప్రమత్తంగా ఉండాలని, ముందస్తు ప్రణాళికలను సిద్దం చేసి కలెక్టర్‌కు, ఉన్నతాధికారులకు పంపాలని అన్నారు. వరద ముంపు ప్రభావిత గ్రామాలను గుర్తించి అక్కడ ప్రజలకు పునరావాస కేంద్రాలకు సురక్షితంగా పంపేందుకు సన్నద్దంగా ఉండాలన్నారు. ఈ సమావేశంలో జెడ్పీ అధికారులు, మండల పరిషత్ అధికారులు పాల్గొన్నారు.

# అధికారులు... మా రహదారి మార్గాన్ని బాగు చేయరా...!?

## లింకు రహదారికి మోక్షం లేదా..?

*కారేపలి, జూన్ 22, ప్రభాతవార్త :*





గ్రామాల మధ్య లింకు రహదారులు అధ్వాన్నంగా మారిన ఇటు అధికారులు... అటు ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడంతో నేడు ఒకటిన్నర కిలోమీటర్ల రహదారి మార్గం గుంటలమయమై వాహనదారులు రైతులు ప్రజలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్న వైనం ఇది. మా రహదారి మార్గాన్ని బాగు చేయరా...? అని బాధిత గ్రామాల ప్రజలు తమ గోడు పట్టించుకోరా...? అని ప్రశ్నిస్తున్న తీరు ఇది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. సింగరేణి మండలం గుట్టకింద గుంపు గ్రామ పంచాయితీ పరిధిలో గల గాజులతండా గ్రామం నుండి ఉసిరికాయలపల్లి, సీతారాంపురం బీటీ రహదారి మార్గం వరకు ఒకటిన్నర కిలోమీటర్ల మట్టి లింకు రహదారి మార్గం కలదు. ప్రతినిత్యం ఈ రహదారి మార్గం ద్వారా రైతులు తమ పొలాలకు వెళ్ళడంతో పాటు ఏజెన్సీ గ్రామాలకు వెళ్ళేందుకు తక్కువ సమయం తీసుకుంటుంది. అయితే ఈ రహదారి మార్గానికి ఏలాంటి మరమ్మత్తులు చేయకపోవడంతో ప్రస్తుతం లోతైన గుంటలు పడి ప్రయాణించడానికి వీలు లేకుండా ఉంది. ఈ మార్గంలో రహదారి చుట్టూ తుమ్మ చెట్టు కొమ్మలు అల్లుకొని ప్రమాదకరంగా మారింది. ఈ మార్గంలో తరచుగా ప్రమాదాలు జరుగుతున్న నియంత్రించేందుకు చర్యలు తీసుకోవడం లేదు. పలుమార్లు ఈ ప్రాంత ప్రజలు ఎమ్మెల్యేలు, ఎంపీలకు వినతిపత్రాలు అందజేసిన.... ఏలాంటి ప్రయోజనం చేకూరడం లేదని స్దానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు మా రహదారి మార్గాన్ని బీటీ నిర్మాణం చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని బాధిత గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## అక్రమ రిజిస్ట్రేషన్ రద్దు చేయాలి

### గ్రామకంఠం భూమిని అక్రమంగా రిజిస్టర్ చేయించుకొని వారిపై చర్యలు తీసుకోవాలి



*వైరా, జూన్22,ప్రభాతవార్త:*

వైరా మున్సిపాలిటీ పరిధిలోని దిద్దుపూడి గ్రామంలో కొంతమంది అక్రమార్కులు గ్రామకంఠం భూమిని అక్రమ రిజిస్ట్రేషన్లు చేయించుకున్నారని వైరా రిజిస్టార్ కార్యాలయం ముందు స్థానికులు నిరసన చేపట్టారు. వైరా మున్సిపాలిటీ పరిధిలోని దిద్దుపూడి గ్రామంలో ఉన్న గ్రామకంఠం భూమిలో రెండు దశాబ్దాల కాలం క్రితం నిరుపేద స్థానికులు ఇళ్ళు నిర్మించుకున్నారు. ఆ భూమి లోతట్టు ప్రాంతం కావడంలో వర్షాలకు ఇళ్ళు తడిసి నేలమట్టమయ్యాయని ఆ పరిస్థితిలో వేరే ప్రాంతంలో ఇళ్ళు నిర్మించుకొని జీవిస్తున్నామని తెలిపారు. మేము నివసించిన స్థలాల్లో స్థానిక అక్రమార్కులు తమ భూమిని అక్రమ రిజిస్ట్రేషన్లు చేయించుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకే ఇంటి నెంబర్‌పై ముగ్గురు వ్యక్తులు 1100 గజాల స్థలాన్ని అక్రమ రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని మరి కొంతమంది మరో వెయ్యి గజాలను రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని వాటిని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామకంఠం భూమిని అక్రమ రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అక్రమ రిజిస్ట్రేషన్ రద్దు చేయాలని రిజిస్ట్రార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానికులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న పసుపుపచ్చ కప్పలు

*గూడూరు, జూన్ 22, ప్రభాతవార్త*

నీటి మడుగుల్లో అరుదైన పసుపు రంగు కప్పలు ప్రత్యక్షమవడంతో పలువురు వాటిని ఆసక్తిగా చూస్తున్నారు. సాధారణంగా మనం ప్రతి నిత్యం నలుపు రంగులో ఉండే కప్పలను చూస్తుంటాము. వర్షాలు కురిసే సమయంలో వాటి సంఖ్య మరింత ఎక్కువగా గమనిస్తుంటాం. నీళ్లల్లో నుండి అవి చేసే నాదాలు చెవులకు చిల్లులు పడే విధంగా ఉండడం గమనిస్తాం. ఇదంతా ఒకటైతే అవే నీటి మడుగుల్లో పసుపురంగు కప్పలు ప్రత్యక్షమవడంతో స్థానికులు ఆసక్తిగా తిలకించిన దృశ్యం శనివారం ఉదయం గూడూరులో కనిపించింది. ఎప్పుడు కూడా ఈ రంగులో కనిపించని కప్పలను ఇప్పుడు చూసిన పలువురు వాటి ప్రత్యేకత గురించి చర్చించుకోవడం వినిపించింది. ఈ పసుపురంగు కప్పలు సాధారణంగా వర్షాకాలం సీజన్‌లో నీటి మడుగుల్లో కనిపిస్తాయి. అరుదుగా కనిపించే పసుపురంగు కప్పల గురించి వాటిని చూసిన వారు ప్రత్యేకంగా చెప్పుకోవడం సహజమే అయినా నిజానికి అవి కూడాసాధారణ కప్పలేనన్న మాట ఉంది. వర్షాలు కురిసిన సమయంలో లోతట్టు ప్రాంతాల్లో వర్షపు నీరు నిల్వ ఉన్నచోట ఈ పసుపు పచ్చ రంగులోని కప్పలు ప్రత్యక్షమవుతుంటాయి. వీటిని బుల్ ఫ్రాగ్స్ అని కూడా అంటారని వాటి గురించి తెలిసిన వారు చెప్పే మాట.

## మాదినేని నాగరాణికి స్వర్ణ నంది అవార్డు



*వైరా, జూన్22,ప్రభాతవార్త:*

పరస పరిమళ ఫౌండేషన్ అమృత శ్రీవర్షిని సాంస్కృతిక సేవా సంస్థ నిర్వహించిన జాతీయ స్వర్ణ నంది పురస్కారాల్లో సామాజిక సేవకురాలైన వైరాకు చెందిన మాదినేని నాగరాణికి స్వర్ణ నంది అవార్డుకు ఎంపికయ్యారు. హైదరాబాద్‌లోని త్యాగరాయ గాన సభలో శుక్రవారం అవార్డును నాగరాణి అందుకున్నారు. 2023-24 సంవత్సరంలో అనాథలకు అభాగ్యులకు నిరుపేదలకు సేవలందించడంలో సామాజిక సేవకురాలుగా గుర్తింపు పొందడంతో ఆమె చేసిన సేవలను గుర్తించి అమృత శ్రీవర్షిని సాంస్కృతిక సేవా సంస్థ ఎంపిక చేసింది. మాదినేని నాగరాణి స్వర్ణ నంది అవార్డు అందుకోవడం పట్ల పలువురు అభినందనలు తెలియజేశారు. అభినందనలు తెలిపిన వారిలో మాదినేని నాగమణి, యన్నం మాణిక్యమ్మ, రంగా వాసవి, రాయపూడి రజిని, గుడిమెట్ల రజిత, రంగా సత్యనారాయణ, పుప్పాల అనంతరామయ్య, మాదినేని లక్ష్మణ్‌రావు, తాటిపల్లి సుధీర్, రామన అచ్యుత్ అభినందనలు తెలియజేశారు.

## వైరా గ్రేట్ విజన్ లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో పట్టాలు వితరణ




*వైరా, జూన్22,ప్రభాతవార్త:*

గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షురాలు వుంద్రు వరలక్ష్మినమ ఆధ్వరనయంలో లయన్ సూర్యదేవర శ్రీధర్ పుట్టినరోజు సందర్భంగా వైరా మండలం వల్లాపురం గ్రామానికి చెందిన రైతులు నల్లమోతు రవి, బి.శిరీషకి రెండు పట్టాలు అందించారు. ఈ సందర్భంగా రీజియన్ చైర్‌పర్సన్ లగడపాటి ప్రభాకర్‌రావు మాట్లాడుతూ ప్రతిఒక్కరూ తమ పుట్టినరోజు సందర్భంగా సర్వీస్ చేయాలని, సర్వీస్ చేసిన లయన్ శ్రీధర్‌ని అభినందించారు. ఈ కార్యక్రమంలో జిఎంటి కోఆర్డినేటర్ వుంద్రు శ్యామ్‌బాబు, గంగవరపు కిషన్‌రాయ్, వుయ్యూరు రామకృష్ణ, మిట్టపల్లి నాగి, కిరణ్ పాల్గొన్నారు.




**కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు**

## బాధిత కుటుంబానికి ఆర్దిక సాయం



*కారేపల్లి, జూన్ 22, ప్రభాతవార్త :*

ఆర్దిక ఇబ్బందులతో కుటుంబ పోషణ భారంగా ఉన్న పలు బాధిత కుటుంబాలకు అండగా ఉంటూ తనకు తోచిన సాయం చేస్తున్నారు. బీఆర్ఎస్ జిల్లా మైనార్టీ నాయకులు దుండి నారాయణ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. వారి దశధినకర్మలో భాగంగా శనివారం అరకింట బియ్యంతో పాటు రూ. 3వేలు నగదును బాధిత కుటుంబానికి అందజేసి తన ఔదార్యాన్ని చాటుకున్నారు. దుండి నారాయణ చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వారి కుటుంబానికి అన్ని వేళలా అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఎండి కరిముల్లాఖాన్, పేర్ని వెంకటేశ్వర్లు, తురక రవి, దుండి సీతారాములు, దుండి కోటయ్య, దుండి నాగేశ్వరరావు, తెలంగాణ ఉద్యమకారుడు సోమందుల నాగరాజు, హామలి సంఘం నాయకులు తురక రాంబాబు, జూపల్లి వెంకన్న, గోపి, రామారావు, విజయ్, కొదుదల కృష్ణ, సద్దాం హుస్సెన్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారుల మనోభావాల కనుగుణంగా బోధించాలి...



*కారేపల్లి, జూన్ 22, ప్రభాతవార్త :*

చిన్నారులకు ప్రాథమికంగా అక్షరాలు వారి ఆలోచనలు, భావాల కనుగుణంగా అంగన్వాడీ టీచర్లు బోదించాలని కారేపల్లి, కామేపల్లి మండలాల ప్రాజెక్టు సీడీపీవో దయామణి శనివారం పేర్కొన్నారు. సింగరేణి మండల పరిధిలోని అప్పయిగూడెం గ్రామపంచాయితీ పరిధిలో గల రైతు వేదికలో అంగన్వాడీ టీచర్లకు మొదటి బ్యాచ్ 3రోజుల పాటు నిర్వహించే శిక్షణా తరగతులు ముగిసాయి. ఈ సందర్భంగా సీడీపీవో మాట్లాడుతూ.... అంగన్వాడీ కేంద్రాలలో నూతన జాతీయ విద్యా



విధానంలో భాగంగా సవంరించిన ఫ్రీస్కూల్ పాఠ్యాంశాలపై అంగన్వాడీ టీచర్లు పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. పిల్లల మొదడు అభివృద్ధి ప్రక్రియపై అవగాహన, పూర్వ బాల్య దశ ప్రాముఖ్యత పిల్లల సమగ్ర అభివృద్ధిలో పూర్వ ప్రాథమిక విద్య యొక్క ఆవశ్యకత గురించి వివరించారు. సూపర్‌వైజర్లు కె రమాదేవి, కె సుభద్ర, పుష్ప, రోహిణి, రాధ, పలువురు అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# చెప్పింది చేసేదే కాంగ్రెస్ ప్రభుత్వం

**సీఎం రేవంత్ రెడ్డి ఫోటోకు పాలాభిషేకాలు**

**సత్తుపల్లిలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు**



*సత్తుపల్లి, జూన్ 22, ప్రభాతవార్త:*
రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు మెచ్చే విధంగా పాలన అందిస్తూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ఆగస్టు 15లోగా ఒకే విడతలో రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ చేసి తీరుతామని రాష్ట్ర క్యాబినేట్ ఆమోదించడంతో సత్తుపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి , రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా. మట్టా దయానంద్ ఆధ్వర్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా శనివారం రైతులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. ఏఐసిసి నాయకుడు, పార్లమెంట్ సభ్యులు రాహుల్ గాంధీ వరంగల్ సభలో కాంగ్రెస్ డిక్లరేషన్‌లో రూ. 2లక్షల రైతు రుణ మాఫీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో క్యాబినేట్ ఆగస్టు 15 లోగా చేసితీరుతామని ఆమోదించడం పట్ల రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో మరింత అభిమానం పెరిగిందని ఈ సందర్భంగా నియోజకవర్గంలోని సత్తుపల్లి, వేంసూరు, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ మండలాల్లో రైతులు మరియు కాంగ్రెస్ ప్రార్టీ నాయకుల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్లెక్సీకీ పాలాభిషేకాలు చేసి సంబరాలు జరుపుకున్నారు. సత్తుపల్లి పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే డా. రాఘమయి దయానంద్ ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి ప్లెక్సీకి పాలాభిషేకం చేశారు. అనంతరం ఈ సందర్భంగా కేక్ కట్ చేసి కార్యకర్తలకు, రైతులకు, నాయకులకు మిఠాయిలు పంచి ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నీ ప్రభుత్వం నెరవేరుస్తుందని, రైతు రుణమాఫీ కూడా ఏకకాలంలోనే రూ. 2 లక్షల రుణమాఫీ చేయడానికి ప్రభుత్వం కూడా ముందుకు వచ్చిందని ఎమ్మెల్యే డా. రాఘమయ దయానంద్ అన్నారు. ఈ రుణమాఫీ పై త్వరలో విధి విధానాలు రూపొందించి రూ.31 వేల కోట్ల రూపాయాలతో రైతుకలు రుణమాఫీ చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి రైతుల తరుపున మరియు నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ తరుపున ఎమ్మెల్యే డా. రాఘమయ ధన్యవాదాలు తెలిపారు. చెప్పింది చేసేది కాంగ్రెస్ ప్రభుత్వం అని ప్రజలు మెచ్చే విధంగా రాష్ట్రంలో ప్రజా రంజక పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి రానున్న పంచాయతీ మండల పరిషత్‌ల ఎన్నికల్లో కూడా ప్రజలు ఆమోదించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. రాఘమయి కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొత్తూరు ప్రభాకర్‌రావు, చల్లగుళ్ల నర్సింహారావు, గాదె చెన్నారావు, పింగలి శామ్యుల్, దొడ్డా శ్రీనివాసరావు, భీమిరెడ్డి సుబ్బారెడ్డి, ఉడతనేని అప్పారావు, కౌన్సిలర్‌లు గ్రాండ్ మౌలాలి, దూదిపాల రాంబాబు, కమల్ పాషా తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్న వారిలో ఉన్నారు.




**సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్**

## షిర్డీ బయలు దేరిన సత్తుపల్లి భక్తులు

**జెండా ఊపి బస్సును ప్రారంభించిన ఎమ్మెల్యే**



*సత్తుపల్లి, జూన్ 22, ప్రభాతవార్త:*
మహారాష్ట్రలోని షిర్డీ గ్రామంలో వేంచేసి యున్న శ్రీ షిర్డీ సాయిబాబాను దర్శించుకునేందుకు సత్తుపల్లి మరియు చుట్టు పక్కల పరిసర ప్రాంతాల నుండి శనివారం భక్తులు బస్సులో తరలివెళ్లారు. సత్తుపల్లి పట్టణానికి చెందిన మొరిశెట్టి సాంబశివరావు ఆధ్వర్యంలో సత్తుపల్లి నుండి ఖమ్మం వరకు దాదాపు 125 మంది భక్తులు బస్సుల్లో బయలుదేరగా, బస్సులను జెండా ఊపి ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్ ప్రారంభించారు. అక్కడి నుండి రైలులో మార్గం నుండి వెళ్లి ఈ భక్తులు షిర్డీలో మూడు రోజుల పాటు ఉండి బాబాను దర్శించుకొని వచ్చే విధంగా ఏర్పాటు చేసుకున్నారు.

## చెన్నూరు జిల్లా పరిషత్ పాఠశాలకు డైరీలు వితరణ



*కల్లూరు, జూన్ 22, ప్రభాతవార్త*
మండల పరిధిలోని చెన్నూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు అదే పాఠశాలకు అమ్మ ఆదర్శ కమిటి చైర్మన్‌గా పనిచేస్తున్న గంతోటి సునీత, వెంకటేశ్వర్లు దంపతులు 160 మంది విద్యార్ధులకు రోజు వారీ డైరీల నిర్వహణకు ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా విద్యార్ధులు ఆదర్శంగా ఉండేందుకు ప్రభుత్వ పాఠశాల ఒక ఆదర్శంగా ఉండాలనే ఆలోచనతో ఈ డైరీలు పంపిణీ చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం, పోట్రు మధు, ఉపాధ్యాయులు నాగేశ్వరరావు, గాంధీ, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్ధులు పాల్గొన్నారు.

## రైతు ఋణమాఫీ ప్రకటించటం పట్ల హర్షం



*కల్లూరు, జూన్ 22, ప్రభాతవార్త*
తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి ఒకే దఫాలో రెండు లక్షల రూపాయల రైతు ఋణమాఫీ ప్రకటించటం పట్ల కల్లూరు పట్టణం, మెయిన్ రోడ్డులోగల, అంబేద్కర్ విగ్రహం వద్ద శనివారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలియజేస్తూ, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## నీలాద్రీశ్వర స్వామి ఆలయాన్ని జిల్లా ప్రధాన న్యాయమూర్తి



*పెనుబల్లి, జూన్ 22, ప్రభాతవార్త*
మండల పరిధిలోగల శ్రీ నీలాద్రీశ్వర స్వామి ఆలయాన్ని జిల్లా ప్రధాన న్యాయమూర్తి రాజగోపాల్, ఆరవ అదనపు జిల్లా న్యాయమూర్తి మారగాని శ్రీనివాసరావు, సీనియర్ సివిల్ జడ్జి ఖాసీం, అడిషనల్ మెజిస్ట్రేట్ లావణ్య, జిల్లా కోర్టు అడ్మిన్ ఆఫీసర్ హరికృష్ణలు శనివారం సందర్శించారు. వారికి ఆలయ చైర్మన్ చీకటి నరసింహారావు, ఈఓ వెంకట రమణ, కోర్టు సిబ్బంది వనమా లక్ష్మణ్, లాజర్, శ్యామ్ త్రినాథ్‌లు స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన వారికి ఆలయ సిబ్బంది ఘనంగా సన్మానించారు.

## ఒకే దఫాలో ఋణమాఫీ పట్ల హర్షం

*కల్లూరు, జూన్ 22, ప్రభాతవార్త*
వరంగల్ రైతు డిక్లరేషన్‌లో రాహుల్‌గాంధి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం రైతులకు ఒకే దఫాలో రూ. 2 లక్షలు ఋణమాఫీ చేయాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నేతృత్వంలో జరిగిన మంత్రి వర్గ సమావేశంలో నిర్ణయించింది. ది. 12-12-2018 నుండి ది. 09-01-2023 మధ్య ఐదేళ్ళ కాలంలో రైతులు తీసుకున్న ఋణాలను మాఫీ చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం తీర్మానించడం పట్ల తెలంగాణ రైతాంగం పక్షాన రాష్ట్ర మంత్రి వర్గానికి శీలం బ్రహ్మారెడ్డి హర్షం వ్యక్తం చేస్తూ, ధన్యవాదాలు తెలిపారు.

## కాంగ్రెస్ శ్రేణుల సంబురాలు

*గోదావరిఖని, ప్రభాతవార్త.*
కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రుణ మాఫీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకు, రాష్ట్ర మంత్రుల దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి, తుమ్మల నాగేశ్వర రావుకు కృతజ్ఞతలు తెలుపుతూ గోదావరిఖని స్థానిక ప్రధాన చౌరస్తాలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు తిప్పారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో సంబురాలు జరిపారు.

## ఎరువులు, విత్తనాలు కొరత లేదు

**ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన జిల్లా వ్యవసాయ అధికారి**



*సత్తుపల్లి, జూన్ 22, ప్రభాతవార్త:*
ప్రస్తుత వ్యవసాయ సీజన్‌లో రైతులకు కావాల్సిన ఎరువులు, విత్తనాలు జిల్లా వ్యాప్తంగా అందుబాటులో ఉన్నాయని, జిల్లా వ్యవసాయశాఖ అధికారి ఎం. విజయ నిర్మల తెలిపారు. శనివారం సత్తుపల్లి మండలంలోని పలు ఎరువులు దుకాణాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గోడౌన్‌లో ఉన్న నిల్వాలకు మరియు మిషన్‌లలో నిల్వాలకు వ్యత్యాసం చూసుకోవాలని ఎరువుల విత్తనాల కొనుగోలులో రైతులకు విధిగా బిల్లులు ఇవ్వాలని, అనుమతి బిల్లులు మురియు ఎన్‌వాయిస్ లేని ఎరువులు నిల్వాలు ఉన్నట్లయితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆమె హెచ్చరించారు. అనంతరం మండలంలోగల తాళ్లమడ, నారాయణపురం గ్రామాల్లో ప్రభుత్వ రాయితీపై సరఫరా చేసిన జీలుగు పంట (పచ్చిరొట్ట) సాగును ఆమె పశీలించారు. అనంతరం రైతులతో పలు అంశాలపై విజయ నిర్మల మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయశాఖ అధికారి వై. శ్రీనివాసరావు, ఉధ్యానవన అధికారి వేణు, ఏఈఓలు టి. ఆశాజ్యోతి,నరేష్, రైతులు లక్ష్మీ నారాయణ, నున్నా సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



## జనార్దన్‌రావు కుటుంబ సభ్యులను పరామర్శించిన మంత్రి పొంగులేటి

*నేలకొండపల్లి, జూన్ 22 ప్రభాతవార్త:* ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, గాంధేయవాధి, నేలకొండపల్లి మండల కాంగ్రేస్ పార్టీ మాజీ అధ్యక్షుడు, ఆర్యవైశ్య మహసభ ఉమ్మడి ఖమ్మం జిల్లా మాజీ అధ్యక్షుడు కొత్తా జనార్దన్‌రావు అకాల మృతిని పురస్కరించుకుని శనివారం నేలకొండపల్లి నందు మృతుడు జనార్దన్‌రావు కుటుంబ సభ్యులను రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పరామర్శించారు. అంతకు ముందు మృతుడు కొత్తా జనార్దన్‌రావు చిత్రపటం వద్ద ఆయన పూలు జల్లి ఘనంగా నివాళులు అర్పించారు. మృతుడు కొత్తా జనార్ధన్‌రావు కుటు ంబ సభ్యులకు ఆయన తన ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలిపారు. అలాగే, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ మృతుడు కొత్తా జనార్దన్‌రావు చిత్రపటం వద్ద నివాళులు అర్పించారు. ఈ



కార్యక్రమంలో మృతుడు కొత్తా జనార్దన్‌రావు పెద్ద కుమారుడు కొత్తా వేణుబాబు, మనుమడు కొత్త దినేష్‌తో పాటు ఇతర కుటుంబ సభ్యులు, పలువురు మండల కాంగ్రేస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తెరువని మోడల్ స్కూల్ బాలికల హాస్టల్

## ఎస్ఓ నిర్లక్ష్యం విద్యార్ధినుల అవస్థలు

*తిరుమలగిరి ప్రభాతవార్త:* రాష్ట్ర ప్రభుత్వం కళాశాలలు తిరిగి ప్రారంభించి 22 రోజులు అవుతున్నప్పటికీ నాగారం మండల పరిధిలోని పసునూరు మోడల్ స్కూల్‌లో ఉన్న బాలికల హాస్టల్ తెరవకపోవడం ఎస్ఓ నిర్లక్ష్యానికి నిదర్శనమని విద్యార్థులలో తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పాఠశాలల, కళాశాలను ప్రారంభానికి రెండు రోజుల ముందే హాస్టల్ వసతులను పరిశీలించుకుని ప్రభుత్వ ఆదేశాల మేరకు జూన్ 1న హాస్టల్‌ను తిరిగి ప్రారంభించాల్సి ఉండగా అక్కడ బాధ్యతలు నిర్వహిస్తున్న అధికారిని మాత్రం ఇవేమీ పట్టనట్లుగా వ్యవహరించడం బాధాకరమని అన్నారు. గత మూడు రోజులుగా విద్యార్థునీలు కళాశాలకు హాజరవుతూ తిరిగి ఇంటికి వెళ్తున్నారు. రవాణా సౌకర్యం లేని విద్యార్థులు మాత్రం కళాశాలకు రావడానికి ఇబ్బందులు పడుతూ గైరాజరవుతున్నారని తెలిపారు. శుక్రవారం 14 మంది విద్యార్థినిలు కళాశాలకు హాజరై తిరిగి ఇంటికి వెళ్లినట్లు తెలుస్తోంది. శుక్రవారం ఏడుగురు విద్యార్థులు కళాశాలకు హాజరైయ్యారు. మధ్యాహ్నం భోజనాన్ని ఇంటి వద్ద నుండి తెచ్చుకుంటున్నామని వారు తెలిపారు. రోజులు గడుస్తుండడంతో కళాశాలలో పాటలు తప్పిపోతున్నాయని విద్యార్థులను ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులు



స్పందించి స్పెషల్ ఆఫీసర్‌పై చర్యలు తీసుకొని హాస్టల్‌ను ప్రారంభించాలని కోరారు.

### ఫోన్‌లో ఎస్ఓ వివరణ కోరగా

పాఠశాలలో మోటర్ కాలిపోయిందని, చిన్న చిన్న మరమ్మతులు ఉన్నాయని, అందుకే హాస్టల్ తెరవలేదని తెలిపారు. విద్యార్థినీలు ఎవరు హాస్టల్‌కు రాలేదని అన్నారు.

## 26న కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయండి

*మద్దిరాల, జూన్ 22 ప్రభాతవార్త:* రాష్ట్రంలో మూడు లక్షలకు పైగా ఉన్నటు వంటి కాంట్రాక్ట్, ఔట్‌సోర్సి ంగ్ కార్మికులను యుద్ధ ప్రతిపాదికన పర్మినెంట్ చేసి ఉదో ్యగ భద్రత కల్పించాలని తెలంగాణ ప్రగతిశీల భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం(ఐఎఫ్‌టియు) మద్దిరాల మండలం అధ్యక్షులు మరికంటి ఉపేందర్ అనా ్నరు. స్థానిక మద్దిరాల మండల కేంద్రంలో జూన్ 26న జరిగే కలెక్టరేట్ కార్యాలయం ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలంటూ ముద్రించిన కరపత్రంను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మరికంటి ఉపేందర్ మాట్లాడుతూ కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లను అమలు చేస్తామని బరితెగించి నరేంద్రమోదీ బీజేపీ ప్రభుత్వం మూడవ సారి అధికారంలోకి వచ్చి రాగానే నాలుగు లేబర్ కోడ్‌లను అమలు చేస్తామని బరితెగించి ప్రకటించిందన్నారు. ఈ ప్రకటనను వెంటనే వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేస్తుందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఆరు నెలలు పూర్తయినప్పటికి నేటికి కార్మికుల సమస్యలను పరిష్కరించడం లేదు, 73 షెడ్యూల్ ఎంప్లాయిమెంట్ గెజిట్‌లను పెరుగుతున్న థరలకు అనుగుణంగా కాకుండా చాలా తక్కువ వేతనాలతో కుదించేసింది. ఇది కార్మిక వ్యతిరేక చర్యగా గత కేసీఆర్ ప్రభుత్వం 5 షెడ్యూల్ జీవోలను విడుదల చేసింది. కానీ యజమాన్యంల ఒత్తిడితో వాటికి గెజిట్ నోటిఫికేషన్ ఇవ్వకుండా తొక్కేసింది. కాబట్టి ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని రంగాల కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు పెరిగే విధంగా చూడాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం



జరుగుతుందన్నారు. కేజీబీవీ, మిషన్ భగీరథ, మోడల్ స్కూల్, గ్రామపంచాయతీ, ఆశ, అంగన్‌వాడీ, కార్మికుల పట్ల రేవంత్ రెడ్డి ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని కోరారు. వీరికి అతి తక్కువ వేతనాలు చెల్లిస్తూ ఎక్కువ శ్రమను చేయించుకుంటున్నారని, కనీసం పీఎఫ్, ఈఎస్ఐ లాంటి రిటైర్మెంట్ బెనిఫిట్ ్స అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలను మెరుగుపర్చాలని, ప్రమాదవశాత్తు మృతి చెందిన వారికి పది లక్షలు, మా ్యరేజ్, మెటర్నిటి గిఫ్ట్‌లకు లక్ష రూపాయలు, సహజ మరణానికి ఐదు లక్షలకు పెంచాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో మరుగుదొడ్లు, ముత్రశాలలు శుభ్రం చేయడానికి స్కావెంజర్లని నియమించాలని రేవంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. గత ప్రభుత్వం స్కావెంజర్లని రాష్ట్రంలో 32వేల మందిని తొలగించిందని హేయమైన చర్య అని ఎద్దేవా చేఉశారు. మిషన్ భగీరథ సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల పట్ల ఎజెనీ ్సలు అన్యాయంగా వ్యవహరిస్తున్నాయని కనీస వేతనాలు క్రమ క్రమంగా ఇవ్వడం లేదని విమర్శించారు. కార్మిక వర్గ సమస్యలు పరిష్కరించాలని ఈనెల 26న సూర్యాపేట కలెక్టర్ ముందు ధర్నా నిర్వహిస్తున్నట్లు దీనికి పెద్ద ఎత్తున అన్ని రంగాల్లో కార్మికుల హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు జిల్లా నాయకులు నాగెల్లి రామనర్స య్య, బిఓసి జిల్లా కమిటీ సభ్యులు మాదాసు యాదగిరి, తెలంగాణ ప్రగతిశీల భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం మండల ప్రధాన కార్యదర్శి బరపటి శ్రీను, మండల ఉపాధ్యాక్షులు మాతంగి ఉప ్పలయ్య, మండల కమిటీ సభ్యులు ఉపేందర్, ఇర్జాల కిరణ్, విరబోయిన రాములు, గుండు సతీష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

### మళ్ళీ పండితాపురం సంత వేలం పాట వాయిదా



*కామేపల్లి, జూన్ 22 ప్రభాతవార్త:* కామేపల్లి మండలం కొమ్మినేపల్లి గ్రామ పంచాయితీ పరిధిలోని పండితాపురం శ్రీకృష్ణప్రసాద్ పశువుల సంత బహిరంగ వేలం పాశనివారం రెండవ సారి వాయిదా పడింది. ఖమ్మం డీఎల్‌పీఓ టీ. నాగలక్ష్మి ఆధ్వర్యంలో సంత వేలం పాటను సంత భవనంలో నిర్వహించారు. ఈ ఆర్దిక సంవత్స రం 9నెలలకు గాను రూ. 1కోటి 84లక్షల 70వేల 646లు మద్దతు ధరను ప్రభుత్వం ప్రకటించగా సంతను దక్కించుకోవడానికి గుత్తేదారులు భూక్య వీరన్న, బానోతు శంకర్, బోడా శ్రీనులు పోటీపడ్డారు. భూక్య వీరన్న రూ. 1 కోటి 30లక్షలకు వేలం పాడగా ప్రభుత్వం వారు నిర్ణయించిన మద్దతు ధర రాకపోవడంతో సంత పాటను అధికారులు వాయిదా వేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జి. రవీందర్, ఏన్కూరు, ఖమ్మం రూరల్, రఘునాధపాలెం ఎంపీవోలు జీవీఎస్ నారాయణ, రాజారావు, శ్రీనివాసరెడ్డి, కారేపల్లి సీఐ బి. తిరుపతిరెడ్డి, ఎస్ఐ పి. ప్రవీణ్‌కుమార్, కొండాయిగూడెం సొసైటీ చైర్మన్ డి. హన్మంతరావు, పంచాయితీ కార్యదర్శులు గుగులోత్ నెహ్రూ, పెంద్ర అనిల్‌కుమార్, కోటేశ్వరరావు, రవి, సురేష్, రమేష్, రాజేష్, పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### నేడు రేవంత్‌రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం

*కామేపల్లి, జూన్ 22 ప్రభాతవార్త:* కామేపల్లి మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో కొత్తలింగాల క్రాస్ రోడ్డులో (రామ్‌రెడ్డి వెంకటరెడ్డి విగ్రహం) పక్కన ఆదివారం ఉదయం 10గంటలకు డీసీసీ పిలుపు మేరకు స్దానిక శాసనసభ్యులు కోరం కనకయ్య, టీపీసీసీ జనరల్ సెక్రటరీ రాంరెడ్డి గోపాల్‌రెడ్డి ఆదేశాను సారం కాంగ్రెస్ పార్టీ అత్యంత ప్రతిష్టాత్మకంగా ఏకకాలంలో రైతులకు రూ. 2లక్షల రుణమాఫీకి క్యాబినెట్ ఆమోదం తెలిపిన నేపథ్యంలో కృతజ్ఞతలు తెలియజేయుటకు పాలాభిషేకం, సంబురాలు నిర్వహిస్తున్నట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సి ంహారెడ్డి శనివారం తెలిపారు. మండల కాంగ్రెస్ నాయకులు, రైతులు, పార్టీ ప్రజా ప్రతినిధులు, గ్రామ శాఖ అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

### విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి



*పెద్దవూర, జూన్ 22 ప్రభాతవార్త:* విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని ఎంఈవో లావురి బాలు నాయక్ అన్నారు. శనివారం మండలంలోని కొత్తగూడెం ప్రాథమిక పాఠశాలను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా పలు విద్యార్థుల హాజరు పట్టికతో పాటు పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన బోజనం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటరమణ, ఉపాధ్యాయులు లక్ష్మమ్మ ఉన్నారు.

# అక్రమ కేసులు ఎన్ని పెట్టినా ఎదుర్కొంటా

**కార్యకర్తలకు అండగా ఉంటా**
**మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్**
**అధైర్య పడొద్దని కృష్ణకు భరోసా**



క్రైం ఖమ్మం, జూన్ 22, ప్రభాతవార్త: ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తూ అక్రమ పద్ధతుల్లో ఎన్ని కేసులు పెట్టిన ఎదుర్కొంటానని మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ స్పష్టం చేశారు. ఖానాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో నాలుగు రోజుల క్రితం బారస నాయకుడు కార్పొరేటర్ కర్నాటి కృష్ణను అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. శనివారం మాజీ మంత్రి స్వయంగా కృష్ణ గృహానికి వెళ్లి అక్రమ అరెస్టుకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని ఎవరు అధైర్యపడవద్దని సూచించారు. బారస పార్టీ ప్రజా ప్రతినిధులకు నాయకులకు, కార్యకర్తలకు ఎటువంటి ఆపద వచ్చిన కష్టంలో అండగా ఉంటానని పేర్కొన్నారు. అసలు కృష్ణను ఎందుకు అరెస్ట్ చేయాల్సి వచ్చిందో పోరాడుదాం అని పోరాటాలకు వెనకాడ వద్దని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కృష్ణ నివాసంలో ఆయన్ను పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పగడాల నాగరాజు, నాయ కులు గుండాల కృష్ణ, కూరాకుల వలరాజు, బ చ్చు విజయకుమార్, బిక్కసాని జస్వంత్ చిన్ని, నవీ న్, గిరి, షకీనా అప్పారావు, ఉస్మాన్, సాయి పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరికి బదిలీలు సహజం

**-చేసిన సేవలో చిరస్థాయిగా నిలుస్తాయి**
**-గిరిజనులకు సేవ చేయడం నా అదృష్టం ... ప్రతీక్‌జైన్**
**-గిరిజనుల మన్ననలు పొందేలా సేవ చేస్తా .. జితేష్ వీ.పాటిల్**



భద్రాచలం, ప్రభాతవార్త : ప్రభుత్వ ఉద్యోగంలో చేరిన తరువాత ఐఎఎస్, ఐపీఎస్ అధికారుల నుంచి మొదలుకుని అటెండర్ స్థాయి ఉద్యోగాల వరకు విధులు నిర్వహించే ప్రతి ఒక్కరికి బదిలీలు అనేది సర్వసాధారణమని, తాను చేస్తున్న కార్యాలయంలో బాధ్యతగా విధులు నిర్వహించి ప్రజలకు తన వంతు సేవలు అందించడం ఎంతో గొప్ప విషయమని భద్రాద్రి జిల్లా కలెక్టర్, ఇంచార్జ్ ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి జితేష్ వీ.పాటిల్ అన్నారు. శుక్రవారం భద్రాచలంలోని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి క్యాంపస్‌లో వికారాబాద్ జిల్లాకు జిల్లా కలెక్టర్‌గా బదిలీపై వెళ్ళిన ప్రతీక్‌జైన్ కుటుంబసభ్యులకు ఏఎస్పీ పరితోష్ పంకజ్, ఐటిడిఏ యూనిట్ అధికారులు సిబ్బంది ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో ఆయన కుటుంబసభ్యులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ఐటిడిఏ ప్రాజెక్టు అధికారిగా 11 నెలల వ్యవధిలో గిరిజనులకు తన వంతుగా విశిష్ట సేవలు అందించి అనతికాలంలోనే జిల్లా కలెక్టర్‌గా పదోన్నతి పొంది మన నుంచి వీడ్కోలు తీసుకుని వెళ్ళిపోవడం కొంత బాధాకరమైన తాను ఆదివాసీ గిరిన కుటుంబాలకు, గిరిజన సంక్షేమానికి, వారి అభివృద్ధి కొరకు ఎంతో కృషి చేశారని అన్నారు. ప్రస్తుతం తాను మన దగ్గర నుంచి వెళ్ళిపోయినా గిరిజనులకు ఆయన అందించిన సేవలు తప్పకుండా మనకు, గిరిజనులకు గుర్తుండిపోతాయని అన్నారు. తాను కూడా ఆయన విధంగానే గిరిజనులకు నా వంతు సేవలు అందిస్తానని అన్నారు.

అనంతరం వికారాబాద్ జిల్లా కలెక్టర్‌గా బదిలీ అయిన ప్రతీక్‌జైన్ మాట్లాడుతూ .. 2023 జులై 15న ఐటిడిఏ ప్రాజెక్టు అధికారిగా బాధ్యతలు తీసుకున్నానని, 11 నెలల కాలంలో ముఖ్యంగా విద్య,వైద్యంపై ప్రత్యేక దృష్టి సారించానని, గిరిజన విద్యార్థిని, విద్యార్థులు చదువు వెనుకబడి పోకుండా ఉండడానికి నా వంతు కృషి చేశానని, అలాగే గిరిజన రైతులకు, గిరిజన గ్రామాలలో కరెంటు సౌకర్యం కొరకు సహకరించానని, గిరిజనులకు రావాల్సిన బెనిఫిట్స్ అన్ని వచ్చే విధంగా కృషి చేశానని అన్నారు. నేను బాధ్యతలు తీసుకున్న సమయంలోనే గోదావరి వరదలు రావడంతో చాలా మందికి పునరావాస కేంద్రాలకు తరలించి సౌకర్యాలు కల్పించానని, అలాగే అసెంబ్లీ ఎన్నికలు, పార్లమెంట్ ఎన్నికలు, అందరూ సహకారంతో విజయవంతంగా నిర్వహించడానికి కృషి చేశానని, గిరిజనుల కొరకు విశిష్ట సేవలు అందించిన దానికి ప్రతిఫలంగా నాకు త్వరగానే జిల్లా కలెక్టర్‌గా పదోన్నతి వచ్చి వికారాబాద్ జిల్లాకు వెళ్ళడం జరిగిందని, ఇన్ని రోజులు నాకు విధులలో సహకరించిన ఐటిడిఏ యూనిట్ అధికారులకు, వార్డెన్లకు, అందరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నానని ఆయన అన్నారు. అధికారులకు కానీ, సిబ్బందికి కానీ, కార్యాలయం పరంగా ఏమైనా అత్యవసర పనులు ఉంటే తప్పకుండా నాకు సంప్రదించవచ్చునని, తప్పనిసరిగా నా యొక్క సహకారం అందిస్తానని, ఇన్ని రోజులు నేను ఐటిడిఏలో పని చేయడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్‌రాజ్, ఏపీవో భీమ్, డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అధికారిణి మణెమ్మ, ఆర్సీవో గురుకులం వెంకటేశ్వరరాజు, ఖమ్మం డీడీ విజయలక్ష్మి, ఎస్‌వో సురేష్‌బాబు, డీటీఆర్‌వో ఎఫ్ఆర్ శ్రీనివాస్, ఏసీఎంవో రమణయ్య, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, ఏపీవో పవర్ మునీర్‌పాషా, ఉద్యానవాదికారి అశోక్, కొండారెడ్డి విభాగం అధికారి నరేష్, జీసీడీవో అలివేలు మంగతాయారు, మేనేజర్ ఆదినారాయణ, ఏటిడీవోలు నరసింహారావు, రూపాదేవి, చంద్రమోహన్, జేడీఎం హరికృష్ణ, పర్యవేక్షకులు అని విభాగాలకు చెందిన అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర పోలీసు శౌర్య పతాకంకు ఎంపికైన సీఐ బీ.అశోక్



దుమ్ముగూడెం, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర పోలీసు శౌర్య పతాకంకు ఎంపికైన జాబితాను శనివారం డైరెక్టర్ ఆఫ్ జనరల్ పోలీసు తెలంగాణ విడుదల చేశారు. భద్రాద్రికొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం పీఎస్‌లో పనిచేస్తున్న సీఐ బీ.అశోక్ శౌర్య పతకానికి ఎంపికయ్యారు. మావోయిస్టు కార్యకలాపాలను నియంత్రించడంలో కృషి చేసినందుకు ధైర్యసాహసాలు ప్రదర్శించిన పోలీసు శాఖ గుర్తించి ఈ పతకానికి ఎంపిక చేశారు. సీఐ అశోక్ బాబు రాష్ట్ర శౌర్య పతాకం ఎంపిక అవ్వడం పట్ల తోటి సిబ్బంది, వివిధ రాజకీయ పార్టీల నాయకులు అభినందించారు.



## కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని సన్మానించిన బీఎంఎస్ నాయకులు



కొత్తగూడెం, జూన్ 22 - ప్రభాతవార్త: సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ ఏబీకేఎంఎస్ నాయకులు హైదారాబాద్‌లోని దిల్ కుశ అతిథి గృహంలో కేంద్ర బొగ్గు, గనుల శాఖా మంత్రి జి. కిషన్‌రెడ్డిని శనివారం మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. కేంద్ర మంత్రితో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. సింగరేణి సంస్థకు సంబంధించిన పలు అంశాలపై క్షుణ్ణంగా వారికి తెలియజేశారు. తగిన ఆదేశాలు జారీ చేయాలని కోరారు. సింగరేణికి నూతన బొగ్గు బ్లాక్‌లు కేటాయింఆలని, తెలంగాణ రాష్ట్ర గత ప్రభుత్వం రాజకీయ కారణాలతో బొగ్గు బ్లాక్‌లకు వేలంలో పాల్గొనకుండా సింగరేణి మనుగడకు తీరని అన్యాయం చేసిందని, వెంటనే కొత్త బొగ్గు బ్లాకులను కేటాయించాలని సింగరేణిని కాపాడానలి కోరారు. తెలంగాణ ప్రభుత్వ సంస్థల ట్రాన్స్‌కో, జెన్కో నుంచి సింగరేణికి రూ.29 వేల కోట్లు బకాయిలు ఉనానయని, తగిన చర్యలు తీసుకొని బకాయిలు సింగరేణికి వెంటనే చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. సింగరేణిలో కేంద్రీయ విద్యాలయాలు ఏర్పాటు చేయాలని, కార్మికుల పిల్లలకు నాణ్యమైన విద్యకోసం కేంద్రీయ విద్యాలయాలు ఏరావటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏబీకేఎంఎస్ కార్యదర్శి మాధవ్ నాయక్, రమాకాంత్, పులి రాజారెడినడ, యాదగిరి సత్తయ్య, పవన్‌కుమార్, శ్రీనివాసరాజు, చాట్ల అశోక్, మాదాసి రవీందర్, అన్ని ఏరియాల ఉపాధ్యక్షులు, కార్యదర్శులు కృష్ణారెడినడ, అప్పాని శ్రీనివాస్, మొగిలిపాక రవి, నాయని సైదులు, కిషన్, శ్రీధర్‌రెడ్డి, ఉట్ల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## రూ.5లక్షల విలువ గల ఎండు గంజాయి పట్టివేత

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త ::



భద్రాచలం పట్టణంలోని కూనవరం రోడ్డు నందు ఆర్టీఏ చెక్‌పోస్టు వద్ద ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో సీఐ రహిమున్నీసా భేగం సిబ్బందితో తనిఖీలు చేపట్టారు. తనిఖీ చేస్తుండగా అటుగా వస్తున్న ఓ కారును ఆపి ఎక్కడి నుంచి వస్తున్నారని ఆరా తీయగా పొంతన లేని సమాధానం చెప్పడంతో కారు మొత్తాన్ని తనిఖీ చేయగా గంజాయి ఉండటాన్ని గమనించారు. వెంటనే కారును, కారులోని ఇద్దరు వ్యక్తులను అదుపులోని తీసుకుని ఎక్సైజ్ శాఖ భద్రాచలం కార్యాలయానికి తరలించారు. నిందితుల విచారణ అనంతరం వివరాలను సీఐ వెల్లడించారు. వీరు ఒడిస్సా రాష్ట్రం కలిమెలలో గంజాయిని కొనుగోలు చేసి భద్రాచలం మీదుగా హైద్రాబాద్ తరలిస్తున్నట్లు విచారణలో తేలిందని అన్నారు. గంజాయి 20 కేజీల ఉందని, దీని విలువ రూ.5లక్షలు ఉంటుందని తెలిపారు. నిందితుల వద్ద నుంచి గంజాయిని, వాహనాన్ని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు.